ప్రజాశక్తి

మంగళవారం 22 ఆగస్టు 2023   8 పేజీలు



గుంటూరు



పల్నాడు

ఎదురుచూపులే..

- బదిలీ ఉపాధ్యాయులకు అందని వేతనాలు
- ఈనెలా పూర్తికాని ప్రక్రియ
- ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న టీచర్లు

ప్రజాశక్తి-గుంటూరు



సమస్య పరిష్కారం కోసం గుంటూరు డిఇఒ కార్యాలయంలో ఇటీవల వినతిపత్రం ఇచ్చిన యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు (ఫైల్)

'తాడికొండ మండలంలో పనిచేస్తున్న ఇద్దరు ఎస్‌జిటి ఉపాధ్యాయులు (భార్యా, భర్త) ఇటీవల జరిగిన బదిలీల్లో పెదకాకాని మండలానికి వెళ్లారు. అయితే రెండు నెలలుగా వీరికి జీతాలు విడుదల కావట్లేదు. హౌసింగ్ లోన్ తీసుకొని ఇల్లు నిర్మించుకున్న వీరు బ్యాంకుకు ప్రతినెలా 5వ తేదీన ఇఎంఐ చెల్లించాల్సి ఉంది. కానీ జీతాలు రాకపోవటంతో ఇఎంఐలు కట్టడానికి అప్పులు చేస్తున్నారు. ఇంట్లో ఇద్దరికీ జీతాలు రాకపోవటంతో ఆర్థిక పరిస్థితి కష్టంగా ఉందని వాపోతున్నారు. మరోవైపు తాజాగా విద్యాశాఖ చేపట్టిన పనిసర్దుబాటు వీరి పేర్లు కూడా ఉండటంతో పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లుగా ఉంది వీరి పరిస్థితి. జిల్లాలో బదిలీలు పొందిన ఉపాధ్యాయులందరి పరిస్థితి దాదాపుగా ఇదే విధంగా ఉంది.'

జిల్లాలో బదిలీలు, ప్రమోషన్లు పొందిన ఉపాధ్యాయులకు రెండు నెలలుగా జీతాలు లేవు. బదిలీలు పొందిన కొత్త స్టేషన్లలో వీరి పేర్లు సిఎఫ్ఎంఎస్‌లో నమోదు చేసే ప్రక్రియ ఇప్పటికీ పూర్తి కాకపోవటంతో సెప్టెంబర్ 1న జీతాలు వస్తాయనే నమ్మకం లేదు. దీంతో వివిధ అవసరాల కోసం రుణాలు పొందిన వారు, ఇంట్లో అవసరాలకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారు. జిల్లాలో ఇటీవల సుమారు 4వేల మంది ఎస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్ కేడర్ ఉపాధ్యాయులు బదిలీలు పొందారు. అలాగే ఐదారు వందల మంది ప్రమోషన్లు పొందారు. వీరిలో

▸ 2లో

ప్రభుత్వం కక్షసాధింపు ధోరణి మానుకోవాలి



ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం కక్షసాధింపు ధోరణి మానుకోవాలి. గత పిఆర్‌సి ఉద్యమ సమయంలో బలవతంగా, తమకు అంగీకారం, ప్రమేయం లేకపోయినా సవరించిన జీతాలు ఒక్కరోజులోనే ఖాతాల్లో జమ చేశారు. ఇప్పుడు బదిలీ అయిన ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వటానికి సాంకేతిక సమస్యలని సాగు చెబుతున్నారు. ఇప్పటికే తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంట్లో అవసరాలు, వైద్య ఖర్చులకు కూడా డబ్బుల్లేక ఇబ్బంది పడుతున్నారు. ప్రతి నెలా అప్పులు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. సమస్యను తక్షణమే పరిష్కరించి, సెప్టెంబర్ 1న జీతాలు జమయ్యేలా చర్యలు తీసుకోవాలి.

ఎం.కళాధర్, యుటిఎఫ్ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి.



2లో

కొండవీడు కోటలో ప్లేజోన్ పార్కు, క్యాంటీన్

- సందర్శకుల కోరిక మేరకు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశం
- కొండవద్ద పర్యాటకులతో మాటామంతి, అధికారులతో సమావేశం



గుంటూరులో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు, నాయకులు

24న మున్సిపల్ కార్మికులు చలో విజయవాడ

జయప్రదం కోసం గుంటూరు, నరసరావుపేటలో బైక్ ర్యాలీలు

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 24వ తేదీన చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ది గుంటూరు మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.సాల్మన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం గుంటూరు, నరసరావుపేటలో బైక్ ర్యాలీలు చేశారు. గుంటూరులోని నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకూ బైక్ ర్యాలీ చేయగా ముత్యాలరావు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టి నాలుగేళ్లయినా కాంట్రాక్ట్,

▸ 2లో



నరసరావుపేటలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు, నాయకులు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

రాజకీయ పరిణామాలపై 25న సభ

గుంటూరుకు రానున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు-ప్రస్తుత రాజకీయ పరిణామాలపై సభ ఈనెల 25న మధ్యాహ్నం 3 గంటలకు గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరుగుతుందని, సభకు సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు హాజరవుతారని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు తెలిపారు. సోమవారం బ్రాడీపేటలోని పార్టీ కార్యాలయంలో సభ ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక నిత్యజీవితావసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్, విద్యుత్ ఛార్జీలు, కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని చెప్పారు. పేదల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు

▸ 2లో



మాట్లాడుతున్న వి.కృష్ణయ్య

సాగర్ కుడికాల్వకు నీరివ్వాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య

ప్రజాశక్తి-సత్తెనపల్లి

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సాగర్ కుడి కాల్వ ఆయకట్టు పరిధిలో నారుమడులకు, ఆరుతడులకు సాగర్ నీటిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పుతుంబాక భవన్‌లో జరిగిన సిపిఎం పల్నాడు జిల్లా కమిటీ సమావేశానికి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.లక్ష్మీశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు. కృష్ణయ్య మాట్లాడుతూ వర్షాల్లేక పైర్లు దెబ్బతింటున్నాయని, మిర్చి ఇంకా నాటాల్సి ఉందని, సత్వరమే సాగర్ నీటిని విడుదల చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విద్యుత్ చట్టం తెస్తుంటే రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని, మణిపూర్‌లో ఘటనలపైనా నోరు మెదపడం లేదని, పార్లమెంటులోనూ బిజెపికి సహకరించారని విమర్శించారు. పోలవరం నిర్వాసితుల

▸ 2లో

సాగర్ కుడికాల్వకు నీరివ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

సమస్య, రాజధాని విధుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. రైతులకు ఇచ్చిన రుణాలపై బ్యాంకుల్లో పావలా వడ్డీ, కానీ సున్నా వడ్డీ కానీ విడుదల చేయలేదని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య మాట్లాడుతూ సత్తెనపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు రైతులకు మార్కెట్ ధరకు అనుగుణంగా పరిహారం ఇవ్వాలన్నారు. సిపిఎస్ రద్దు చేస్తానన్న జగన్ మోహన్ రెడ్డి ఉద్యోగులకు ద్రోహం చేశారని, దీనిపై వైఖరిని చంద్రబాబు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులు, ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని ప్రకటించిన జగన్‌మోహన్‌రెడ్డి 50 వేల మంది ఉద్యోగులకు గాను పది వేల మందినే పర్మినెంట్ చేసి మిగతా వారికి అన్యాయం చేస్తున్నారని చెప్పారు. ఐదేళ్ల సర్వీస్ పూర్తయిన అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని కోరారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో 28 మండలాలకు గాను నాలుగు మండలాల్లోనే సాధారణ వర్షపాతం నమోదైందని, మిగతా ప్రాంతాలు వర్షాభావాన్ని ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఈ క్రమంలో ప్రత్యామ్నాయ పంటలకు విత్తనాలు సరఫరా చేయాలని కోరారు. అంగన్వాడీలపై రాజకీయ వేధింపులు ఆపాలని, బిఎల్‌ఒ డ్యూటీల నుండి మినహాయించాలని కోరారు. మున్సిపల్ కార్మికులకు రక్షణ పరికరాలు నెలలతరబడి పెండింగ్‌లో పెట్టారని, వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.గోపాల్‌రావు, జి.రవిబాబు, నాయకులు జి.మల్లేశ్వరి, జి.బాలకృష్ణ, డి.విమల, డి.శివకుమారి, కె.హనుమంతురెడ్డి పాల్గొన్నారు.

రాజకీయ పరిణామాలపై 25న సభ

(మొదటి పేజీ తరువాయి)

పట్టుగొమ్మలుగావున్న ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని, ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామని వాగ్దానం చేసిన నరేంద్ర మోడీ కనీసం లక్ష ఉద్యోగాలైనా కల్పించపోగా, ఉన్న ఉద్యోగాలు ఊడగొడుతున్నారని విమర్శించారు. మణిపూర్‌లో నాలుగు నెలల నుండి దాడులు, గృహదహనాలు, మహిళలపై వేధింపులు జరుగుతున్నా ఆ రాష్ట్రాన్ని ప్రధాని సందర్శింక పోవడం దారుణమన్నారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం ట్రూప్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలు, కస్టమర్ ఛార్జీలు తదితర ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలు పెంచిందన్నారు. వ్యవసాయ పంపుసెట్లుకు మీటర్లు బిగించే ప్రక్రియను చేపట్టి పేద రైతులకు ఉచిత విద్యుత్‌ను ప్రశ్నార్థకం చేశారని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీల అమలు, విశాఖ రైల్వే జోన్, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించకుండా రాష్ట్రానికి కేంద్రం తీరని అన్యాయం చేసినా రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్షాలు బిజెపికి మద్దతివ్వడం సరికాదని, ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో జరిగే సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.నళినీకాంత్, నాయకులు బి.లక్ష్మణరావు, కె.నాగేశ్వరరావు, ఎ.నికల్సన్, ఎస్.ఖాశిం షహీద్, సమీర్, ఎస్.కె. ఖాశింవలి పాల్గొన్నారు.

పులివెందులకు పోటీగా పిడుగురాళ్ల : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

అభివృద్ధిలో పులివెందులకు పోటీగా పిడుగురాళ్ల పట్టణం పురోగమిస్తోందని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 3వ వార్డులో సోమవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా 3వ సచివాలయం భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. రూ.900 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామని, ప్రధాన రహదారిని వెడల్పు చేశామని, మరో రెండు నెలల్లో బైపాస్ పూర్తి చేస్తామని చెప్పారు. ఈ ఏడాది చివరికి మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తవుతుందన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

కొండవీడు కోటలో ప్లేజోన్ పార్కు, క్యాంటీన్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా/యడ్లపాడు



పర్యాటకులు, అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

కొండవీడుకోట ప్రాంతాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. సోమవారం హైకోర్టుకులో ఓ కేసు నిమిత్తం హాజరయ్యేందుకు వెళ్లిన కలెక్టర్ తిరుగు ప్రయాణంలో యడ్లపాడు మండలంలోని కొండవీడు కోట ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడున్న సందర్శకులతో కొద్దిసేపు మాట్లాడారు. చిన్నారుల కోసం ప్లే జోన్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని, సందర్శకుల కోసం క్యాంటీన్ ఏర్పాటు చేయాలని కొందరు సందర్శకులు కలెక్టర్‌ను కోరగా త్వరలోనే ఏర్పాటు చేస్తామని కలెక్టర్ హామీనిచ్చారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఉన్న వసతులతో పాటు, మరిన్ని సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందని సంబంధిత అధికారులతో అన్నారు. ఈ ప్రాంతంలో ఇప్పటికే అవుట్ రైవల్ సొల్యుషన్స్ సంస్థతో చేసుకున్న ఒప్పందం మేరకు జరుగుతున్న పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. వచ్చేనెల 27న ప్రపంచ పర్యాటక దినత్సవం నేపథ్యంలో 15 నాటికి ట్రెక్కింగ్, క్లైమ్బింగ్, రాక్ క్యాంబింగ్, బోటింగ్, నైట్ క్యాపింగ్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అటవీ శాఖ ద్వారా జరుగుతున్న సాహస క్రీడలు, ఇతర విన్యాసాల అభివృద్ధి పనులపై చర్చించారు. కలెక్టర్ వెంట అటవీశాఖ జిల్లా అధికారి రామచంద్రరావు, యడ్లపాడు తహశీల్దార్, ఇఒపిఆర్‌డి ఉన్నారు.

24న మున్సిపల్ కార్మికులు చలో విజయవాడ

(మొదటి పేజీ తరువాయి)

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామన్న హామీని అమలు చేయలేదన్నారు. కేవలం 10వేల మందినే పర్మినెంట్ చేయటం ఎన్నికల స్టంట్ అన్నారు. మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికుల్ని పర్మినెంట్ చేయకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. సిఎం హామీలు అమలు చేయాలని, పర్మినెంట్, సమాన పనికి సమాన వేతనం, పాత పెన్షన్ విధానం అమలు తదితర డిమాండ్ల సాధనకు చలో విజయవాడ కార్యక్రమంలోగా ప్రభుత్వం స్పందించకపోతే కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలో అత్యవసర సేవలు నిలుపుదల చేసి, నిరవధికి సమ్మెలోకి వెళతామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నగర నాయకులు షేక్.గౌస్‌పీరా, ప్రభుదాసు, జి.శ్రీనివాసరావు, బాలప్రసాద్, నాగూర్‌వలి, మరియదాసు, ప్రసాదరావు పాల్గొన్నారు.

కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న తమను పర్మినెంట్ చేయాలని మున్సిపల్ కార్మికులు, ఉద్యోగులు డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం 24న నిర్వహించే 'చలో విజయవాడ' జయప్రదం కోసం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలో సోమవారం బైక్ ర్యాలీ చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి పట్టణంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా యూనియన్ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.సాల్మన్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్లయినా తన మాటను నెరవేర్చలేదన్నారు. సమాన పనికి సమాన వేతనం, కనీస వేతనం ఏపీ మున్సిపల్ కార్మికులకు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతో జీవనం కష్టమైందని, అర్థాకలితోనే కార్మికులు పనులు చేయాల్సి వస్తోందని చెప్పారు. కోవిడ్ కాలంలోనూ ఫ్రంట్‌లైన్ వారియర్స్‌గా పని చేసిన తమకు చప్పట్లు కొట్టడం మినహా సదుపాయాలేమీ కల్పించలేదని, చప్పట్లు కడుపు నింపవనే విషయాన్ని సిఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు గుర్తించాలని కోరారు. సమస్యలను పరిష్కరించకుంటే ఆశలవారీగా ఉధృత ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. చలో విజయవాడలో మున్సిపల్ కార్మికులు, ఉద్యోగులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ర్యాలీలీ పల్లయ్య, పి.ఏసు, వీరకుమార్, నవీన్, శ్రీను, నరసింహారావు పాల్గొన్నారు.

ఎదురుచూపులే..

(మొదటి పేజీ తరువాయి)

ఒకే మండల పరిధిలో బదిలీలు పొందిన వారు, ఇంకా కొద్ది మందికే జీతాలు వస్తున్నారు. సుమారు 3 వేల మందికిపైగా ఉపాధ్యాయులకు జూన్, జులై జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. వీరు అప్పటి దాకా పనిచేసిన పాత స్టేషన్‌లో వేతన బిల్లులు వేసే డిడిఒ లాగిన్ నుండి బదిలీ పొందిన ఉపాధ్యాయుని పేరును తొలగించాల్సి ఉంటుంది. కొత్తగా బదిలీ పొందిన స్టేషన్ డిడిఒ సదరు ఉపాధ్యాయుని పేరును తన పరిధిలో నమోదు చేసి, సిఎఫ్‌ఎంఎస్‌కు అప్రూవల్ కోసం పంపించాలి. సిఎఫ్ఎంఎస్ అప్రవల్ రాగానే కొత్త ప్రాంతాల్లోని డిడిఒలు వేతన బిల్లులు వేయటానికి అవకాశం ఉంటుంది. కానీ ఈ ప్రక్రియ ఇప్పటికీ పూర్తి కాలేదు.

ప్రతి నెలా 25వ తేదీలోగా ఉద్యోగుల వేతన బిల్లులు వేయాల్సి ఉంటుంది. కానీ బదిలీ, ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయుల పేర్లు కొత్త డిడిల పరిధిలోనే నమోదు కాలేదు. ఒక వేళ ఎంత వేగంగా చేసిన కనీసం పది పదిహేను రోజులు పడుతుందని అంటున్నారు. దీంతో ఆగస్టు నెల జీతం సెప్టెంబర్ 1న కూడా వేతనం జమ కాదని స్పష్టం అవుతుంది. దీంతో ఆయా ఉపాధ్యాయుల తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉపాధ్యాయులంతా వ్యక్తిగత లోన్లు, వాహన లోన్లు, హౌసింగ్ వంటి అనేక రుణాలు తీసుకొని ప్రతినెలా ఇఎంఐలు చెల్లించాల్సి ఉంది. సకాలంలో బ్యాంకు ఖాతాల్లో డబ్బులు లేక, పెనాల్టీలు కట్టాల్సి వస్తోందని వాపోతున్నారు. కాగా సిఎఫ్ఎంఎస్ ధ్రువీకరణకు పంపించాల్సిన అవసరం లేకుండానే డిడిఒలే ధ్రువీకరించే విధంగా వారం క్రితం ఉత్తర్వులు విడుదల అయినా సాంకేతిక సమస్యలు ఎదురతున్నాయని, దీంతో మళ్లీ సిఎఫ్ఎంఎస్ వారికే పంపించాల్సి వస్తుందని చెబుతున్నారు.

ఇదిలా ఉంటే తాజాగా విద్యార్థుల సంఖ్యకు అనుగునంగా విద్యాశాఖ పని సర్దుబాటు ప్రక్రియ చేపట్టింది. దీంట్లో రెండు నెలల క్రితం బదిలీ అయిన వారూ ఉండటం గమనార్హం. ఇప్పటికే ఒక చోట నుండి మరొక చోటుకి బదిలీ అయిన వారు ఇప్పుడు ఇంకో పాఠశాలకు వెళ్లాల్సి రావటంతో ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఉపాధ్యాయులను వేధింపులకు గురి చేస్తుందని ఉపాధ్యాయ సంఘాలు విమర్శిస్తున్నాయి.

సభ జయప్రదం కోసం కరపత్రాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-తాడేపల్లి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు-ప్రస్తుత రాజకీయ పరిణామాలపై 25వ తేదీ గుంటూరులో జరిగే సభను జయప్రదం చేయాలని కోరుతూ ఉండవల్లి సెంటర్ సిపిఎం కార్యాలయంలో సోమవారం కరపత్రం ఆవిష్కరించారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ రాజ్యాంగానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని, మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావడానికి కుట్ర చేస్తోందని విమర్శించారు. భావ ప్రకటన స్వేచ్ఛను కాలరాస్తూ ప్రజలపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తోందన్నారు. మరోవైపు కార్పొరేట్లకు దేశ సంపదను కారుచౌకగా కట్టబెడుతుందని విమర్శించారు. ఆనాడు బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమం జరిగిందని, ఈనాడు క్విట్ బిజెపి ఉద్యమాన్ని నడపాల్సిన అవసరముందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో బిజెపిని ఓడిస్తేనే దేశానికి పట్టిన పీడ పోతుందని అన్నారు. సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ కార్యదర్శి ఎం.రవి మాట్లాడుతూ 25న సభకు రాజధాని గ్రామాల నుంచి ప్రజలు పెద్దసంఖ్యలో రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎం.భాగ్యరాజు, వి.వెంకటేశ్వరరావు, ఇ.రామారావు, సిహెచ్.సుందరరావు, ఎస్‌కె పీరూసాహెబ్ పాల్గొన్నారు. తాడేపల్లి పట్టణంలోని ఎమ్మెల రామయ్య కాలనీలోనూ కరపత్రాలను ఆవిష్కరించారు. నాయకులు వి.దుర్గారావు, వెంకన్న, రఫీ, హసీనా, ఎం.మల్లేశ్వరి, లక్ష్మి, రమణ, రాము పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మండలంలోని ఆత్మకూరులోని నిమ్మగడ్డ రామ్మోహనరావు విజ్ఞాన కేంద్రంలో సిపిఎం విస్తృత సమావేశం నిర్వహించగా కరపత్రాన్ని ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా ఉన్న పరిశ్రమలను ప్రైవేటుపరం చేస్తున్నాయని అన్నారు. యువతను నిరుద్యోగులగా మారుస్తున్నారని, ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. మరోవైపు కేంద్రలోని బిజెపి మత ఉద్రిక్తలను రెచ్చగొడుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు ప్రస్తుత రాజకీయ పరిణామాలపై 25న మధ్యాహ్నం మూడు గంటలకు గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగే సభలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు ప్రసంగిస్తారని, ప్రజలంతా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు యు.దుర్గారావు, జి.అజయ్‌కుమార్, డి.పద్మనాభశర్మ, బి.రాంబాబు, సిహెచ్.సీతారామాంజనేయులు, వి.రామారావు, సిహెచ్.గిరిధరరావు, ఆనందం బాబ్జి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు-ప్రస్తుత రాజకీయ పరిణామాలపై ఈనెల 25న మధ్యాహ్నం 3 గంటలకు గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహిస్తున్న సభలో కార్మికులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.లక్ష్మీనారాయణ, వై.నేతాజి పిలుపునిచ్చారు. సోమవారం పాతగుంటూరు సిఐటియు కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడారు. కేంద్రంలో తొమ్మిదేళ్లుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో నాలుగున్నరేళ్లుగా అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం తీవ్రమైన ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. అధిక ధరలు, నిరుద్యోగం, మతోన్మాద దాడులు, అవినీతి తదితర సమస్యలను కేంద్రం పరిష్కరించకపోగా, మరింత తీవ్ర అయ్యేందుకు బిజెపి దోహదం చేస్తుందన్నారు. కార్మిక చట్టాలు మార్చిందని, రైతు వ్యతిరేక చట్టాలు చేసిందని, రాష్ట్రాల హక్కులను హరిస్తోందని విమర్శించారు. చిరుద్యోగులందరికీ వేతనాలు పెంచుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన వైసిపి అధికారంలోకి వచ్చాక విస్మరించిందన్నారు. ఎప్పుడూ లేని విధంగా విద్యుత్ ఉద్యోగులకు రివర్స్ పిఆర్‌సి ఇచ్చిందని, ఉద్యోగ సంఘాల మధ్య చీలికలు సృష్టిస్తోందని, హామీకి భిన్నంగా కొద్ది మంది కాంట్రాక్ట్ ఉద్యోగులనే రెగ్యులర్ చేస్తూ మిగిలిన వారికి అన్యాయం చేస్తోందని విమర్శించారు. సిపిఎస్ రద్దు హామీని రద్దు చేసుకుందన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 25న జరిగే సభలో ఉద్యోగ, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.



ఉండవల్లి



ఆత్మకూరు

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు :రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. కనీసం పది సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసి, సర్వీసులో కొనసాగుతున్న ప్రభుత్వ, జెడ్పీ, మండల్ పరిషత్, ఏపీ రెసిడెన్షియల్, ఏపీ సోషల్ వెల్ఫేర్, ఏపీ ట్రైబల్ వెల్ఫేర్, ఎయిడెడ్ ఉపాధ్యాయులు ఈనెల 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. డైట్ లెక్చరర్లు, ఎంఇఒలు, ఇతర తనిఖీ అధికారులు అనర్హులన్నారు. దరఖాస్తు చేసే అభ్యర్థులు గత సర్వీసులో ఏ విధమైన క్రమశిక్షణ చర్యలూ పొంది ఉండకూడదన్నారు. ఎంఇఒలు, ఉప విద్యాశాఖ అధికారులు వారికి వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం కమిటీ ఏర్పాటు చేసి డిఇఒ కార్యాలయానికి నెల 24లోగా అందించాల్సి ఉంటుం దన్నారు.

టిడిపి గెలుపుతో వైసిపిలో భయం

ప్రజాశక్తి-తెనాలి:పంచాయతీ ఎన్నికల్లో ఓటమిని అంగీకరించలేని వైసిపి, ఆ పార్టీ తరపున ఎవ్వరికి మద్దతు ఇవ్వలేదని చెప్పటం హాస్యాస్పదంగా ఉందని టిడిపి మండల పార్టీ అద్యక్షులు కేసన కోటేశ్వరరావు అన్నారు. ఇటీవల జరిగిన బుర్రిపాలెం సర్పంచ్, హాఫ్‌పేట వార్డు ఎన్నికల్లో టిడిపి బలపరిచిన అభ్యర్థులు గెలిచిన సంగతి తెలిసిందే. ఈ నేపధ్యంలో పంచాయతీ ఎన్నికల్లో ఎవ్వరికీ మద్దతునివ్వలేదని ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు చెప్పటం దారుణమన్నారు. టిడిపి విజయంతో వైసిపికి వణకు పుట్టిందన్నారు. బుర్రిపాలెంలో సర్పంచ్ అభ్యర్థిగా టిడిపి బలపరిచిన పరుచూరి విజయలక్ష్మి భారీ మెజారిటీతో గెలిచారని, వైసిపి బలపరిచినట్లు ఎమ్మెల్యే శివకుమార్, సిఎం జగన్, మాజీ సిఎం రాజశేఖరరెడ్డి ఫోటోలతో కరపత్రం ముద్రించి ఊరంతా పంచిన శాఖ మూరి రవీంద్రబాబుకు డిపాజిట్లు కూడా దక్కలేద న్నారు. దీనిపై స్పందించిన టిడిపి నాయకులు సోమ వారం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి, వైసిపి వైఖరిని ఎద్దేవా చేశారు. ఎవ్వరికి మద్దతు ఇవ్వకుంటే ఓడి పోయిన తరువాత ప్రకటన చేయటం ఏమిటని ప్రశ్నిం చారు. అధికార వైసిపిపై వ్యతిరేకత ఈ ఎన్నికల్లో స్పష్టమైంద న్నారు. సమావేశంలో నాయకులు కె.ఏడుకొండలరు. వై. అనిత, పి శ్రీనివాసరావు, కె.రవి, బి.అబ్రహాం, నాగమణి, కె.నాగభూషణం, కె.శ్రీను, శంకర్, వై.శివ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి


మృతురాలు మలిశెట్ట సలోమి


తీవ్రంగా గాయాలపాలైన వెంకట్రావమ్మ, కాళేశ్వరరావు

- చర్చి ప్రారంభోత్సవానికి వెళ్లి వస్తుండగా పాకాలపాడు సమీపంలో ఘటన
- ధూళిపాళ్ల సమీపంలో మరో ఘటన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం పాకాలపాడు సమీపంలో ఆదివారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, 8 మందికి గాయాలయ్యాయి. క్రోసూరు మండలం 88 తాళ్ళూరుకు చెందిన 10 మంది గుంటూరు సమీపంలో ఉన్న దాసరిపాలెంలో జరిగిన చర్చి ప్రారం భోత్సవంలో పాల్గొనేందుకు ఆటోలో బయలుదేరి వెళ్లారు. చర్చి ప్రారంభం అనంతరం ఆటోలో తిరిగి వస్తున్నారు. మార్గమధ్యంలో పాకాలపాడు సమీపంలో ఆటో డ్రైవర్ యోహాన్‌కు ఫోన్ కాల్ రావడంతో ఆటోను రోడ్డు పక్కన ఆపిమాట్లాడుతున్నాడు. ఈక్రమంలో సత్తెనపల్లి వైపు నుండి క్రోసూరు వెలుతున్న టిప్పరు వెనుక నుండి ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో 88 తాళ్ళూ రుకు చెందిన మలిశెట్ట సలోమి (38) అక్కడిక్కడే మృతి చెందింది. మలిశెట్టి సోమయ్య, నాగేంద్రమ్మల కాళ్ళకు చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. ఆటో డ్రైవర్ యోహాన్, మరియమ్మ, పెర్సీ, ప్రభావతి, గుడిపాడుకు చెందిన మల్లే శ్వరిలకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనం ద్వారా సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించారు. మృతురాలు సలోమికి భర్త వెంకటస్వామి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సత్తెనపల్లి రూరల్ పోలీ సులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కారును ఢీ కొట్టిన బైక్

ద్విచక్ర వాహనం కారును ఢీకొన్న సంఘటనలో మహిళ మృతి చెందగా తండ్రి కొడుకులు తీవ్రంగా గాయపడ్డారు. సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల సమీపంలో సోమవారం జరిగిన ఈ ప్రమాదంలో పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లికి చెందిన గడ్డం పున్నమ్మ (48) మృతి చెందగా, ఆమె భర్త గడ్డం కాళేశ్వరరావు, కుమారుడు రవికిషోర్ లు తీవ్రంగా గాయపడ్డారు.బ్రాహ్మణపల్లికి చెందిన కాళేశ్వరరావు భవన నిర్మాణ కార్మికునిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు.చిన్న కొడుకు మహేష్ బాబు తాడికొండ మండలం మోతడక చలపతి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఆఖరి సంవత్సరం చదువుతున్నాడు . కళాశాల నుండి ఫోన్ రావటంతో కాళేశ్వరరావు భార్య పున్నమ్మ పెద్ద కుమారుడు రవికిషోర్ లు ద్విచక్ర వాహనం పై గుంటూరు బయలుదేరారు. మార్గమధ్యంలో సత్తెనపల్లి నుండి భృగుబండ వెళ్లేందుకు కారు మలుపు తిప్పుతున్న క్రమంలో బైకు, కారును ఢీకొట్టింది. పున్నమ్మ అక్కడికక్కడే మృతిచెందగా కాళేశ్వరరావు, రవికిషోర్ తీవ్రంగా గాయ పడ్డారు. బాధితులను 108 వాహనం ద్వారా సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం తండ్రీకొడుకులను మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించారు. సత్తెనపల్లి రూరల్ ఇన్చార్జి ఎస్ఐ షేక్ అమీనూద్దీన్ సంఘటనా స్థలాన్ని పరిశీలించిన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పట్టణంలో మౌళిక వసతుల కల్పనకు కృషి

స్థానిక ప్రజలతో ఎమ్మెల్యే గోపిరెడ్డి

13, 14 వార్డులలో రూ 40 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పట్టణ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. పట్టణంలోని 13, 14 వార్డు ప్రకాష్‌నగర్‌లో రూ .40 లక్షల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రకాష్ నగర్ లోని ఆంధ్ర బ్యాంక్ మరియు లైట్ హౌస్, వైట్ హౌస్, టౌన్ హాల్ పరిసర ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో నూతనంగా నిర్మించబోయే సీ.సీ రోడ్డు, సైడ్ డ్రైనేజీలు, వాటర్ లైన్, లైటింగ్, కల్వర్టుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రజలకు అవసరమైన అన్ని వసతులను కల్పించడమే తన లక్ష్యమని చెప్పారు. నరసరావుపేట పట్టణంలో అన్ని వార్డులలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యమిస్తున్నామని ముఖ్యంగా సిసి రోడ్లు, డ్రైనేజీలను ప్రాధాన్యత క్రమంలో నిర్మిస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించటమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు ఎప్పటికప్పుడు వార్డుల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులు కేటాయించి పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు వివిధ వార్డు ఇంచార్జ్ లు మునిసిపల్ సిబ్బంది మరియు వార్డు సచివాలయ సిబ్బంది పలువురు అధికారులు పాల్గొన్నారు.

యువకుడిపై కేసు నమోదు

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణానికి చెందిన మైనర్ బాలికను జడవల్లి గ్రామానికి చెందిన మిక్కిలి రాఘవేంద్ర అనే అతను ప్రేమిస్తున్నానని మాయ మాటలు చెప్పి నమ్మించి గతంలో అనేకసార్లు బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న బాలిక తల్లి దండ్రులు ఆ యువకుడిని మందలించినప్పటికీ విన లేదు. ఆ బాలిక వెంటపడుతూ ప్రేమించకపోతే ఆమె తం డ్రిని చంపుతానని బెదిరిస్తూ ఉండటంతో రాఘవేంద్ర పై సోమవారం అర్బన్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు అర్బన్ ఎస్ఐ షేక్ హషీమ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు



ఫ్యాన్లు అందిస్తున్న బ్యాంకర్లు

హాస్టల్స్‌కు కెనరా బ్యాంక్ సీలింగు ఫ్యాన్లు అందజేత

ప్రజాశక్తి-గుంటూరు :కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్‌బులిటీలో భాగంగా కెనరా బ్యాంక్ ద్వారా ప్రభుత్వ హాస్టళ్లలో అమర్చేందుకు 100 సీలింగ్ ఫ్యాన్లను సోమవారం ఉదయం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి కి అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని హాస్టల్స్‌లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. ప్రభుత్వం మాత్రమే కాకుండ కార్పోరేట్ సంస్థలు కూడా తమ సామాజిక బాధ్యతను గుర్తెరిగి మౌలిక సదుపాయాల కల్పనలో తమవంతు సహకారాన్ని అందించాలన్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వ అధికారులు కూడా ముందుకు వచ్చి మౌలిక సదుపాయాల కల్పనలో భాగస్వాములు కావచ్చన్నారు. కెనరా బ్యాంక్ అధికారులు ప్రభుత్వ హాస్టలలో అమర్చేందుకు సిఎస్ఆర్ కార్యక్రమం క్రింద 100 సీలింగ్ ఫ్యాన్లను అందించిన కెనరా బ్యాంక్ అధికారులకు అభినందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జేసీ రాజకుమారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.వెంకట శివరామిరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లలితా, డిఆర్ఓ కె.చంద్రశేఖర్ రావు, కెనరా బ్యాంక్ రీజనల్ మేనేజర్ శ్రీనివాస్ కణ్ణన్, చీఫ్ మేనేజర్ శ్యామ్ సుందర్, ఎల్‌డిఎం మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పట్టుబడ్డ మద్యం బాటిళ్లు ధ్వంసం

ప్రజాశక్తి - మేడికొండూరు


క్రేన్ ద్వారా మద్యం బాటిళ్లను ధ్వంసం చేయిస్తున్న పోలీసులు

మండలంలో పలు గ్రామాలలో అక్రమ మద్య విక్ర యిస్తున్న వారిని సబ్ అధికారులు పోలీసులు పట్టుకొని కొన్ని నెలల క్రితం కేసులు నమోదు చేశారు. వేర్వేరు ప్రాంతాలలో పట్టుబడ్డ 33 అక్రమ మద్యం సీసాలను, సోమవారం తుళ్లూరు డిఎస్పి వి పోతురాజు ఆదేశాల మేరకు పేరేచర్ల సమీపంలోని గుంటూరు బ్రాంచ్ కెనాల్ వద్ద క్రేన్ ద్వారా ధ్వంసం చేశారు. మేడికొండూరు సిఐ కే వాసు, వీఆర్వో నరేష్, ఎస్సై ఎం.డేవిడ్ రాజు, ఏఎస్ఐ రాజు, పలువురు పోలీసులు పాల్గొన్నారు.



మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 35,833
మిర్చి ఎగుమతి	: 32,855
మిర్చి నిల్వ	: 12,168

మిర్చి ధరలు

	రూపాయలలో
334	10,000 - 24,000
నెం.5	22,000 - 22,500
273	17,000 - 19,800
341	11,000 - 21,500
4884	9,500 - 19,000
	నాన్ ఎసి
తేజ	10,000 - 24,200
బడిగి	10,000 - 26,500
దేవనూరు డీలక్స్	15,500 - 21,500
తాలుకాయలు	5,000 -14,500
	ఎసి
334	11,000 - 23,500
నెం.5	17,000 - 17,000
341	12,000 - 22,500
తేజ	10,000 - 23,500
బడిగి	10,000 - 26,500
దేవనూరు డీలక్స్	20,000 - 20,000
తాలుకాయలు	6,000 -12,500

పాస్‌పోర్ట్ పోయినది

గ్రంధే వెంకటేశ్వర్లు గుప్తా S/o వెంకట గోవర్ధన బాబు అను నేను పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట ప్రకాష్ నగర్ D.No 12-3-50లో నివాసం ఉంటున్నాను. నేను ఈ నెల 16 న (16-08-2023) ఒరిజినల్ పాస్‌పోర్ట్‌ను (No.W7690292) నరసరావుపేట బస్టాండ్ వైపు జిరాక్స్ షాప్‌కు వెళు తుండగా ఎక్కడో పడిపోయినది.ఎంత వెదికినను దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల క్రింది చిరునామాలో లేదా ఫోన్ నెం.లో తెలుపగలరు.

ఇట్లు.
గ్రంధే వెంకటేశ్వర్లు గుప్తా
S/o వెంకట గోవర్ధన బాబు, **D.No:- 12-3-50,**
శ్వేత రెసిడెన్సి, నరసరావుపేట పట్టణం,
పల్నాడు జిల్లా. **Cell .No:-9642644900**

IN THE COURT OF THE HON'BLE PRL.DIST .JUDGE:: GUNTUR
I.A.No: 2481/2022 ,I.A.No:2482/2022
I.A.No:2483/2022 in I.A.No: 327/2021
in A.S.No: /2021

Between:
Alokam Sudhakara Babu
.... Petitioner/Appellant
And
Nuthalapati Satyanarayana
@Lingaiah and Others....Respondents
To,
R-3: Nuthalapati Bapuji Chowdary,
S/o.Satyanarayana @Lingaiah
,R/o.Dondapadu Village, Thulluru
Mandal, Guntur Dist.

పై నెంబర్లు ఐ.ఎ.లలో R-3 అయిన మీకు నోటీసు నిమిత్తము శ్రీకోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఆర్డరు వేస్తూ ది: 31-08-2023కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని,మీ తరపు వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది:31-08-2023

లంకా విజయకుమార్,
లంకా వంశీకృష్ణ,
పిటీషనరు/ అప్పీలెంటు తరపు న్యాయవాదులు,
రవీంద్ర నగర్,గుంటూరు, సెల్: 9030595227

మహారాజశ్రీ పిడుగురాళ్ల జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం. 162/2020

గుదె హనుమంతరావు ... వాది
మరియు
చల్లకొలుసు రామాంజనేయులు ... ప్రతివాది
ప్రతివాది : చల్లకొలుసు రామాంజనేయులు తండ్రి : చిన్నయ్య, మసీదుపల్లి, ఉదయగిరి మండలం.

పై నెంబరు దావా పరిహారములను కోరుతూ వాది మీపై దావా దాఖలు చేసియున్నాడు. ది. 26-9-2023న ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.
(బై కోర్టు ఆర్డర్)
వాయిదా : 26-9-2023
పిడుగురాళ్ల
తేది: 19-8-2023

డి.చెన్నయ్య,
అడ్వకేటు, పిడుగురాళ్ల.
సెల్ : 94402 14833.

వేలం ప్రకటన
మహారాజశ్రీ గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో, మంగళగిరి
E.P. No. 32/2022 in O.S.No. 118/2022

బిట్వీన్ :
దామర్ల రవిశంకర్ ... డిహెచ్ఆర్
మరియు
వింజమూరి ప్రభుదాసు ... జెడిఆర్

పై నెంబరు ఇ.పి.లో డిహెచ్ఆర్‌కు రావలసిన బాకీ వసూలు నిమిత్తం జెడిఆర్‌కు చెందిన దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది. 11-09-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు పైన తెలిపిన కోర్టులో బహిరంగ వేలం వేయబడును. కావున ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొని ఇ.సి. దాఖలా తనఖాకు లోబడి పాడుకొనవచ్చును.

షెడ్యూలు : గుంటూరుజిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామపంచాయతీ ఏరియా, ఆత్మకూరు గ్రామ డి.నెం. 160/సి అండ్ 160/డి రు దాఖలా చ.గ. 99.5లు స్థిరాస్తి నివేశన స్థలము అందలి డోర్‌నెం. 5-401/4రు దాఖలా ఆర్.సి.సీ. డాబా ఇంటితో సహా హద్దులు
తూర్పు : ఇతరుల ఆస్తి హద్దు.
దక్షిణం : పోలాసి నాంచారయ్య గారి ఆస్తి హద్దు.
పడమర : అ 5-0లు వెడల్పు గల బజారు.
ఉత్తరం : నజీర్ అహ్మద్ గారి ఆస్తి హద్దు.
డిహెచ్ఆర్ విలువ : రూ.25,00,000/-
అమీనా విలువ : రూ.40,00,000/-
వేలంతేది : 11-09-2023
ఫరదర్ హియరింగ్ : 18-9-2023

ఇట్లు
బొర్రా మధు,
డిహెచ్ఆర్ తరపు న్యాయవాది,
మంగళగిరి, గుంటూరుజిల్లా.
సెల్ : 93921 36051.



సమావేశంలో మాట్లాడుతున్న గుంటూరు మల్లీశ్వరి

జీతం పెంచకపోగా బిల్లులు, కేంద్రాల అద్దెలు పెండింగ్

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

అంగన్వాడీలకు జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారని అంగన్వాడి వర్కర్స్ - హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మల్లీశ్వరి అన్నారు. స్థానిక మార్కెట్ యార్డు వద్ద సోమవారం నిర్వహించిన అంగన్వాడీల మండల సమావేశానికి డి.శాంతమణి అధ్యక్షత వహించారు. మల్లీశ్వరి మాట్లాడుతూ తాను అధికారంలోకి వస్తే తెలంగాణ కంటే అదనంగా వేతనాలు పెంచుతామని హామీచ్చిన జగన్ మాట తప్పారని, పైగా నెలల తరబడి టిఎ, డిఎ బిల్లులు, సెంటర్ అద్దెలు పెండింగ్లో ఉంచారని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వైఎస్ఆర్ పోషణ మెనూ చార్జీలను,సెంటర్ అద్దెలను పెంచాలని డిమాండ్ చేశారు. బిఎల్ఒ డ్యూటీల నుండి అంగన్వాడీలను మినహాయించాలన్నారు. ఈ డ్యూటీల వల్ల అంగన్వాడీలపై రాజకీయ ఒత్తిళ్లు వస్తున్నాయని విన్నవిస్తున్నా ప్రభుత్వం మాత్రం విస్మరించడం సరికాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీని అమలు చేయాలని, కనీసం రూ.26 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, అర్హులను సూపర్‌వైజర్లు, టీచర్లుగా ప్రమోట్ చేయాలని కోరారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.హనుమంత్‌రెడ్డి మాట్లాడుతూ వైసిపి పాలనలో అంగన్వాడీలపై రాజకీయ వేధింపులు పెరిగాయని, దీనిలో భాగంగానే ఓ అంగన్వాడి టీచర్‌పై టీచర్‌పై అధికార పార్టీ నాయకుడు ట్రాక్టర్ తోటి తొక్కించి దారుణంగా చంపేశారని మండిపడ్డారు. రకరకాల సాకులతో అంగన్వాడిలను ఉద్యోగం నుండి తొలగించాలని చూస్తున్నారని అన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి అంగన్వాడీలు ఐక్యంగా పెద్దఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా జిల్లాలో చేపట్టే 'అంగన్వాడీల పోరుబాట' కార్యక్రమంలో అందరూ పాల్గొనాలన్నారు. సమావేశంలో షేక్ ఖుదా జోష్ని, దుర్గ, నాగమణి, జానీ బేగం, ఆషా, ముంతాజ్, హసీనా, జయశ్రీ, విజయలక్ష్మి పాల్గొన్నారు.



ఫిర్యాదులను స్వీకరిస్తున్న జెసి శ్యాంప్రసాద్, డిఆర్ఒ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

జగనన్నకు చెబుదాంలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ ఆదేశించారు. నరసరావుపేట కలెక్టరేట్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్పందన హాలులో జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన వారు 251 ఫిర్యాదులను అందించగా జెసితోపాటు డిఆర్ఒ వినాయకం, జిల్లా ఏవో అనీల్ కుమార్ స్వీకరించారు. అర్జిదార్లకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో భోజనం సమకూర్చగా దాతలను జెసి, డిఆర్ఒ సత్కరించారు.

అంబేద్కర్ విగ్రహం అరిష్టమా?



అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు వినతి

సర్పంచ్, ఎంపిపి సహకారంతో ముప్పాళ్ల మండలం చాగంటివారిపాలెంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటును అడ్డుకోవడం హేయమని మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ డాక్టర్ జి.జాన్‌పాల్ అన్నారు. ఈ మేరకు జెసికి విన్నవించారు. పంచాయతీ స్థలంలో దిమ్మె ఏర్పాటు చేయగా స్థానికులైన బత్తుల లక్ష్మి, బత్తుల అమర్, మధిర వెంకటేశ్వరరెడ్డి, రెండెద్దుల వెంకటేశ్వర్‌రెడ్డి అడ్డుకున్నారని, విగ్రహాన్ని తమ ఇళ్ల వద్ద ఏర్పాటు చేస్తే అరిష్టమని, మాలపల్లిలోనే ఏర్పాటు చేసుకోవాలని అడ్డుకోవడం దారుణమన్నారు. విగ్రహం ఏర్పాటుకు స్థలం మంజూరు కోసం జిల్లా కలెక్టర్‌కు గతంలో విన్నవించగా పరిశీలనకు పులిచింతల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వసంతబాబు, తహశీల్దార్, ఇతర అధికారులు వచ్చారని చెప్పారు. అధికారులు స్పందించి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జె.నాగమల్లేశ్వరరావు, ఆర్.చెన్నకేశవులు, జి.ఆనందరావు పాల్గొన్నారు.

మాజీ మావోయిస్టు వినతి



చంద్రవంక దళంలో మావోయిస్టుగా పనిచేస్తూ 2004లో అప్పటి ఐజి చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్పీ ఐఎన్ఆర్ ఎదుట లొంగిపోయానని మండల కేంద్రమైన దుర్గికి చెందిన కందుకూరి అక్కులు చెప్పారు. తాను లొంగిపోయిన సమయంలో బతుకు దెరువు కోసం ఐదెకరాల పొలం ఇస్తామని హామీ ఇచ్చారని, దీని కోసం దుర్గి తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయిందని చెప్పారు. ప్రస్తుతం కుటుంబ పోషణ భారంగా ఉందని ఆవేదనకు గురయ్యారు.

ఇంటి పట్టా కోసం మాజీ సైనికోద్యోగి వినతి



1996లో వాటిల్లిన వరదల్లో తన ఇంటికి చెందిన పట్టా కొట్టుకుపోయిందని, దాని నకలు ఆధారంగా కొత్త పట్టా కోసం కొన్నేళ్లుగా రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని రాజుపాలెం మండలం గణపవరానికి చెందిన మాజీ సైనికోద్యోగి మాదాసు ఏసురత్నం ఫిర్యాదు చేశారు. వృద్ధాప్యం రీత్యా తన కుమారులకు వీలునామా రాయాల్సిన నేపథ్యంలో నకళ్లు అవసరమని చెప్పారు.

స్థలం కబ్జాకు తమ్ముడు యత్నం



తనకు వారసత్వంగా వచ్చిన 9 సెంట్ల ఇంటి స్థలాన్ని తమ్ముడు వస్రా నాయక్ అతని కుమారులు రాములు నాయక్, తారు నాయక్, సోమ్లా నాయక్, సాలి బాయ్ కబ్జా చేయాలని చూస్తున్నారని, ఇందుకు గ్రామ వాలంటీర్ మోహనరావు సహకరిస్తున్నారని బొల్లాపల్లి మండలం కనమలచెరువుకు చెందిన బుక్యా కోటానాయక్ ఫిర్యాదు చేశారు. తమ కుమారులను బెదిరిస్తున్నారని తెలిపారు.

తమ్ముడిపై అన్న ఫిర్యాదు



వారసత్వంగా వచ్చిన రెండిళ్లను పంచుకున్నామని, ఆర్థిక ఇబ్బందులు నేపథ్యంలో తమ్ముడు వెంకటరామాచారి తన ఇంటిని విక్రయించుకుని ప్రస్తుతం నా వాటాగా వచ్చిన ఇంటిని కాజేయాలని చూస్తున్నారని వినుకొండకు చెందిన వెంకటాచారి ఫిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారుల సహకారంతో తన తమ్ముడు నకిలీ పత్రాలు సృష్టించి ఇంటిపై హక్కులు ఉన్నాయని దౌర్జన్యం చేస్తున్నాడని వాపోయారు.

సాగు చేస్తున్నాం.. రాయితీలివ్వండి..



120 ఏళ్లకు పైగా తన తాతలు, తండ్రి, అనంతరం తాను సాగు చేసుకుంటున్న మూడెకరాల అటవీ భూమికి హక్కులు, ప్రభుత్వ రాయితీలు కల్పించాలని నకరికల్లు మండలం గుళ్లపల్లికి చెందిన కుంచపు రాములు ఫిర్యాదు చేశారు. 2006-07 ఆర్వో ఎఫ్ఆర్ రూల్ ప్రకారం గుర్తించి ప్రభుత్వ రాయితీలు వచ్చేలా చూడాలన్నారు. మూడెకరాల సాగు భూమికి ఏడాదికి రూ 3 వేలు చొప్పున అటవీశాఖ అధికారులకు శిస్తులు చెల్లిస్తున్నానని తెలిపారు.

రాయితీ సొమ్ము ఇవ్వడం లేదు



గత ప్రభుత్వ హయాంలో అప్పు చేసి గోకులం షెడ్డు నిర్మించానని, వైసిపి అధికారంలోకి వచ్చాక రాయితీ సొమ్ము సంబంధించిన శాఖ కార్యాలయానికి వచ్చినా సాంకేతిక లోపం వల్ల బ్యాంక్ ఖాతాకు చెల్లించాలంటే సమయం పడుతుందని ఏపీవో తాత్సారం చేస్తున్నారని ముప్పాళ్ల మండలం బొల్లారానికి చెందిన చింతపల్లి రమణ, శ్రీను దంపతులు ఫిర్యాదు చేశారు. గోకులం షెడ్డు కోసం తెచ్చిన అప్పు వడ్డీతో కలిపి రెండింతలైందని, తమకు డబ్బులు ఇప్పించాలని కోరారు.

ఇళ్ల మధ్య ట్రాన్స్‌ఫార్మర్ వద్దు



నివాస గృహాల మధ్య విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటును నిలిపేయాలని పిడుగురాళ్ల పట్టణం 3వ వార్డుకు చెందిన వృద్ధురాలు చంద్రగిరి అంజలిదేవి ఫిర్యాదు చేశారు. 10 అడుగుల రోడ్డులో తన ఇంటి ముందు ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుకు గుంతలు తీశారని, ఈ మార్గంలో నిత్యం జనం, పిల్లలతోపాటు గేదెలూ తిరుగుతూ ఉంటా యని చెప్పారు. రద్దీగా ఉండే మార్గంలో కాకుండా మరో ప్రాంతంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖాధికారులను కోరినా స్పందించడం లేదని చెప్పారు.

సర్వే రిపోర్ట్ ఇవ్వడం లేదు



పొలం సర్వే చేసిన సర్వే అధికారి నివేదిక మాత్రం ఇవ్వడం లేదని మాచవరం మండలం రుక్మిణిపురానికి చెందిన ఎనుముల పెదరామయ్య ఫిర్యాదు చేశారు. తన భార్యకు పసుపు కుంకుమ కింద బెల్లంకొండలో 1.80 ఎకరాల భూమి వచ్చిందని, పాసు పుస్తకం పేరు మార్పునకు సర్వే రిపోర్టు అవసరం కాగా అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు.

రూ.2 లక్షలకు రూ.13 లక్షలిమ్మంటున్నారు



ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన జగన్నన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి స్వీకరించారు. వీటి పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యం ఇవ్వాలని ఎస్పీ ఆదేశించారు. అర్జిదార్లకు నకరికల్లు మండలం, చల్లగుండ్లకు చెందిన చెందిన టి. శ్రీనివాసరావు (వాణి అన్నపూర్ణ రైస్ ట్రేడర్స్) భోజనాన్ని సమకూర్చారు. ఆర్గనైజర్లు బచ్చు వెంకట సత్యనారాయణ, పాల్వాది మధుసూదన్‌రావు, చిన్ని వెంకట శ్రీనివాసరావు పర్యవేక్షించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) ఆర్.రాఘవేంద్ర, ఎఆర్ అదనపు ఎస్పీ డి.రామచంద్రరాజు, క్రైమ్ అదనపు ఎస్పీ ఎస్.కె చంద్రశేఖర్, డీఎస్పీలు కె.వి మహేష్, పి.రాజు, బి.ఆదినారాయణ, యు.రవిచంద్ర, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.2 లక్షలకు రూ.13 లక్షలిమ్మంటున్నారు



కీలవత్ కస్నా నాయక్ వద్ద ఇంటిని తొమ్మిదేళ్ల కిందట తనఖా రిజిస్ట్రేషన్ చేసి రూ.2 లక్షలు అప్పు తీసుకున్నామని, రూ.2 వడ్డీ చొప్పున ప్రతినెలా వడ్డీ చెల్లిస్తున్నామని, ప్రస్తుతం అసలును చెల్లిస్తామంటుంటే రూ.13 లక్షలు అడుగుతు న్నాడని, పైగా బెదిరిస్తున్నాడని మాచర్లకు చెందిన మారబో యిన లక్షయ్య నాగేంద్రమ్మ దంపతులు ఫిర్యాదు చేశారు.

రోడ్డును ఆక్రమించి ఇంటి నిర్మాణం



రోడ్డును అక్రమించి ఇంటి నిర్మాణం చేపట్టడంతో వర్షపు నీరు, ఇంట్లో రోజూ వాడే వ్యర్థపు నీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతోందని నరసరావుపేట మండలం లింగంగుంట్లకు చెందిన కేశంసెట్టి అప్పారావు ఫిర్యాదు చేశారు. దీనిపై ఇంటి యజమాని వినయ్‌కుమార్‌ను అడిగితే దుర్భాషలాడుతున్నారని చెప్పారు.

వాలంటీర్ దాడి చేశాడు



తన ఇంటి ముందు ఉన్న అరుగును ద్విచక్ర వాహనం పార్కింగ్ కోసమంటూ వాలంటీర్ గంజిబోయిన అశోక్ ధ్వసం చేస్తున్నారని, ప్రశ్నించినందుకు దాడి చేశాడని చిలకలూరిపేట పట్టణంలోని చీరాల రోడ్డుకు చెందిన సర్వేపల్లి నాగలక్ష్మి ఫిర్యాదు చేశారు. వాలంటీర్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదన్నారు.

ఇంటిని విక్రయించిన అన్న మళ్లీ దౌర్జన్యం చేస్తున్నాడు..



బతుకుతెరువు కోసం కొన్నేళ్ల క్రితం ఇతర ప్రాంతానికి వెళ్లిన తన అన్న వలివేరు పెద్ద సింగయ్యకు చెందిన ఇంటిని తనకు అప్పటి ధరల ప్రకారం విక్రయించారని, కొద్దికాలం క్రితం మళ్లీ గ్రామానికి వచ్చిన తన అన్న, అతని కుమారుడు ఆనంద్ ఇంటిని తిరిగి ఇచ్చేయాలని దౌర్జన్యం చేస్తున్నారని చిలకలూరి పేట మండలం మురికిపూడికి చెందిన వలివేరు చిన్న సింగయ్య, శాంతమ్మ దంపతులు ఫిర్యాదు చేశారు. దీనిపై చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని చెప్పారు.

వీటితోపాటు మరికొందరు ఫిర్యాదు చేశారు. రొంపిచర్ల మండలం అన్నవరానికి చెందిన రైతు తన పొలంలో వేసిన నువ్వుల పంటను కోసి ఎండబెట్టి నూర్చుదామని వెళ్లే సమయానికి పొలంలో పంట లేదని, ఎవరో తన పంటను ఎత్తుకెళ్లారని ఫిర్యాదు చేశారు. తాను బ్యాంకాక్ వెళ్లేందుకు హైదరాబాద్‌కు చెందిన వెంకటేష్‌కు ఫోన్‌పే ద్వారా రూ.8 లక్షలు పంపించి ఫ్లైట్ టికెట్టు బుక్ చేసుకొని విమానాశ్రయానికి వెళ్లగా అవి నకిలీ టిక్కెట్లని తేలిందని, తనను మోసం చేసిన వ్యక్తి నుండి నష్టపరిహారం ఇప్పించాలని క్రోసూరు మండలానికి చెందిన వ్యక్తి ఫిర్యాదు చేశారు. గ్యాస్ కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్న వ్యక్తి రూ.30 లక్షలతో పరారయ్యాడని మాచర్లకు చెందిన వ్యక్తి ఫిర్యాదు చేశారు.



టిడిపి అధినేత చంద్రబాబును కలిసిన ఆలపాటి అనూహ్య

ప్రజాశక్తి-తెనాలి

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కుమార్తె డాక్టర్ ఆలపాటి అనూహ్య సోమవారం టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలిశారు. హైదరాబాదులోని చంద్రబాబు స్వగృహం లో కలిసిన ఆమె ఆయనకు పుష్పగుచ్ఛం అందిం చారు. ఇటీవల ఉమ్మడి గుంటూరు జిల్లాలో జరిగినర యువగళం పాదయాత్రలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసిన డాక్టర్ అనూహ్య, చంద్రబాబు నాయుడును కూడా కలవటం నియోజ కవర్గంలో చర్చనీయాంశమైంది. తండ్రి ఆలపాటితో కలిసి ప్రత్యేకంగా పార్టీ అధినేతలను కలవటం వెనుక ఆలపాటి వ్యూహంపై చర్చోపచర్చలు సాగుతున్నాయి.

భాషా వైభవంపై వర్సిటీలో క్విజ్ పోటీలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆగస్టు 23న గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని అధికార భాషా దినోత్సవ వారోత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాల యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భముగా విశ్వ విద్యాలయంలోని తెలుగు , ప్రాచ్య భాషా విభాగం వారు విశ్వవిద్యాలయ విద్యార్థులకు కొన్ని సాహితీ అంశాలలో పోటీలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా రెండవ రోజు సోమవారం నాడు తెలుగు భాషా వైభవం అంశం పై క్విజ్ పోటీలను నిర్వహించారు. విద్యార్థులు 10 జట్లుగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వ విద్యాలయ రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద మూర్తి మాట్లాడుతూ తెలుగు భాష ,తెలుగు సాహిత్యం కు సంబంధించిన "నాకు నచ్చిన కథ" వ్యాస రచన వంటి అంశాలలో మంగళవారము కూడా పలు పోటీలను నిర్వహిస్తున్నామని విశ్వవిద్యాలయ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పి. రాజశేఖర్ మాట్లాడుతూ తెలుగు భాష వైభవం నేటి విద్యార్థులు తెలుసుకోవాలని విశ్వవిద్యాలయ విద్యార్థులు



సోమవారం జరిగిన క్విజ్ పోటీలలో వివిధ విభాగాల నుండి అధిక సంఖ్యలో ఈ సాహితీ అంశాల పోటీలలో పాల్గొనడం సంతోషదా యకమని విద్యార్థులను ప్రశంసించారు. మంగళవారం జరగబోయే "వ్యాస రచన,నాకు నచ్చిన కథ వంటి సాహితీ పోటీలలో ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. ఈ సాహితీ అంశాల పోటీ కార్యక్రమాన్ని విశ్వ విద్యాలయ తెలుగు విభాగం వారు సమర్ధ వంతంగా నిర్వహిస్తున్నారని అభినందించారు. ఈ కార్య క్రమాలను తెలుగు విభాగాధిపతి ఆచార్య. ఇ. మాధవి, ఆచార్య ఎన్.కృష్ణారావు, డాక్టర్ బలరాం, పి.వాసు, డాక్టర్ యస్వంత్, విభాగ అధ్యాపకులు పర్యవేక్షిస్తున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వై నేతాజీ

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - తాడికొండ :అంగన్వాడీల సమస్యలు ప్రభుత్వాలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు నేతాజీ అన్నారు. సోమవారం తాడికొండ గ్రామం 8వ సెంటర్‌లో ఏర్పాటు చేసిన అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నియోజకవర్గ ప్రాతిపదికన సెక్టార్‌ల ఏర్పాటు రాజకీయ పెత్తనం కోసం జరిగిందన్నారు. సమస్యలపై సమగ్రంగా పోరాడవలసిన సమయం వచ్చిందన్నారు. రికార్డు వరకు మినహాయిస్తామని చెప్పి ఆనాడు టెక్నాలజీ మన పని తేలిక చేస్తుందన్నారు. కానీ ఇప్పుడు రెండు చేయవలసిన పరిస్థితి ఉందన్నారు. సమస్య పరిష్కారానికి పిడికి వినతి పత్రం ఇచ్చామన్నారు 40 మంది పిల్లలు ఉన్న కేంద్రాలలో వంట పాత్రలు కుండా అందించలేదన్నారు. రెండు సిలిండర్లను అందించాలన్నారు. కేంద్రాలలో కనీస వసతులైన విద్యుత్, మరుగు దొడ్లు, తాగు నీరు వసతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షులు యడ్లపల్లి గాంధీ రాంమోహనరావు, రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు, అంగన్వాడీ తదితరులు పాల్గొన్నారు.

చిర్రావూరులో సమస్యలను పరిష్కరించాలి

అఖిలపక్ష సమావేశం డిమాండ్

9 మందితో కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం రాత్రి ఎంటిఎంసి పరిధిలోని చిర్రావూరు గ్రామంలో సిపిఎం, సిపిఐ, వైసిపి, టిడిపి, జనసేన పార్టీల అఖిల పక్షం సమావేశం జరిగింది. సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు మాట్లాడుతూ కుంచనపల్లి ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం పంట కాలువలో పరిసరాలలో వాడిన వ్యర్థపు మురుగునీరు కలవడం వలన కాలవ పూర్తిగా పూడుకుపోయి సాగు నీరుకు బదులు మురుగునీరు పారడం వలన పంట పొలాలు దెబ్బతింటున్నాయని అన్నారు. ఇరిగేషన్ వాళ్లు పంట కాలువ రిపేరు చేయకపోవడం వలన కాలువ పూడుకుపోయిందని ఆయన ఆవేదన చెందారు. పంట పొలాలు చౌడు భూమిగా మారి సరైనదిగుబడి రాక, రైతులు నష్టపోతున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా కృష్ణానది పరివాహక ప్రాంతంలో వరదలు సంభవించినప్పుడు వందలాది ఎకరాల లంక పొలాలు మునిగిపోయి పంటలు



సమావేశంలో మాట్లాడుతున్న జొన్నా శివశంకర్

దెబ్బతిని రైతాంగం తీవ్ర నష్టాలఊబిలో కూరుకు పోతున్నారని అన్నారు. అంతేకాకుండా అధిక వర్షాలు కురిసినప్పుడు పంట పొలాలలో నిలిచిన వర్షపు నీరు బయటికి పోయే దారి లేక చిర్రావూరు గ్రామ రైతులు పంటలు నష్టపోవాల్సి వస్తుందనిఅన్నారు. ప్రాతూరు నుండి గుండె మెడ చిరావూరు, రామచంద్ర పాలెం, వీర్లపాలెం కొండూరు, అత్తులూరిపాలెంవరకు కష్ణా నదికి దిగువన రిటైనింగ్ వాల్ నిర్మించి మురుగు సమస్యను పరిష్కరించాలన్నారు. గ్రామంలోని పలు సమస్యలు పరిష్కరించుకునేందుకు రైతులందరూ కలిసి రావాలని అన్నారు. అంతేకాకుండా గ్రామంలోని దళితులకు స్మశాన స్థలం లేకపోవడం వలన కష్ణానది పరివాహక ప్రాంతంలో పూడ్చి పెట్టుకునే దుస్థితి ఏర్పడిందని వెంటనే దళితులకు స్మశాన స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. గ్రామంలోని డ్రైన్ల సమస్యను పరిష్కరించాలని, పాడి సంపదను కాపాడుకునేందుకు 13 సంవత్సరాల క్రితం నిర్మించిన పశువుల ఆసుపత్రిని పూర్తిచేసి డాక్టర్ని నియమించాలని వివిధ పార్టీ నాయకులు ఈ అఖిలపక్ష సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు డోకిపర్తి రాజేంద్ర బాబు, పల్లె కృష్ణ, బత్తుల సంసోను, పరిమిశెట్టి శివ నాగేశ్వరరావు, పల్లపాటి సుబ్బారావు, వైసిపి గ్రామ నాయకులు కాసినేడి బాజీ గంగాధరరావు, మేకల సాంబశివరావు, తెలుగుదేశం చిర్రావూరు గ్రామ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు, తెలుగుదేశం నాయకులు పోకల పాములు, అక్కినేని సుబ్రమణ్యం, సిపిఐ తాడేపల్లి మండల ఏరియా కార్యదర్శి ముసునూరు సుహాస్, జనసేన నాయకులు శీర్ల లాల్చంద్, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం 9 మందితో సమస్యల పరిష్కారం కోసం కమిటీ ఏర్పాటు చేశారు.

పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - పెదకాకాని :పంచాయతీ కార్మికులు ప్రాణాలు ఫణంగా పెట్టి మురుగుకాల్వల్లో సైతం పనిచేస్తున్నారని, కనీస వేతనం ఇవ్వాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల గౌరవాధ్యక్షులు ఎన్ శివాజి కోరారు. సోమవారం యూనియన్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతు సర్పంచ్‌కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతు గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నామని, గ్రీన్ అంబాసిడర్లకు రూ.6వేలు గౌరవవేతనం ఇస్తున్నారని పెరిగిన ధరలతో చాలీ చాలని వేతనాలతో ఏ విధంగా బ్రతకాలని ప్రశ్నించారు. పంచాయతీలకు ఆదాయం లేదని వేతనాలు ఆపడం, చేస్తే చేయండి, లేకుంటే మానివేయండని అనడం సరికాదన్నారు. సబ్బులు, నూనె, మాస్కులు, గ్లౌజులు, యూని ఫామ్, గుర్తింపు కార్డులు ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్ర మంలో సిఐటియు నాయ కులు బురద గుంట సాంబయ్య, సంకూరు నీలాంబరం, కోటిపల్లి న త్యన్నా రా య ణ పాల్గొన్నారు.



25న తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం ప్రారంభం

జయప్రదం చేయాలని పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

25న తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం ప్రారంభ కార్యక్రమానికి సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు హాజరు అవుతారని, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞాన కేంద్రం నిర్మాణ కమిటీసభ్యులు తెలిపారు. సోమవారం ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు మండలాల్లో ఆటో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పెదనందిపాడు ప్రాంతం పాలపర్రులో జన్మించిన తేళ్ల నారాయణ అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతంలో అభ్యుదయ భావజాలాన్ని ప్రచారం



చేయడానికి తేళ్ల నారాయణ పేరుతో అనేకమంది దాతల సహకారంతో పెదనందిపాడు మండల కేంద్రంలోని లావు వారి వీధి విజ్ఞాన కేంద్రాన్ని నిర్మాణం చేసినట్లు తెలిపారు. 25న ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా సుందరయ్య విజ్ఞాన కేంద్రం చైర్మన్ బీవీ రాఘవులు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ లావు రత్తయ్య, రాష్ట్ర విజ్ఞాన కేంద్రాల కన్వీనర్ పిన్నమనేని మురళీకష్ణ, పారిశ్రామికవేత్త దాసరి శేషగిరిరావు, గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ గుంటూరు పాశం రామారావు తదితరులు హాజరవుతారని తెలిపారు. ప్రతిపాడు మండలంలోని ప్రత్తిపాడు, గొట్టిపాడు, తుమ్మలపాలెం, బోయపాలెం, కోండ్రుపాడు, రాయపాటివారిపాలెం, తిక్కిరెడ్డిపాలెం, కోయవారిపాలెం, వట్టిచెరుకూరు మండలంలోని పుల్లడిగుంట, కుర్నూతల, చింతపల్లి పాడు, గారపాడు, కాట్రపాడు, వట్టిచెరుకూరు, యామర్తి, పల్లపాడు, సౌపాడు, చమళ్ళమూడి, వింజనంపాడు, గ్రామాలలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం నిర్మాణ కమిటీ సభ్యులు కొత్త వెంకట శివ, మద్దూరి రమణ, చుక్కా యానాదులు తదితరులు పాల్గొన్నారు.



యానిమేటర్ల సమస్యలను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

యానిమేటర్లు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యానిమేటర్ ఉద్యోగుల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం పొన్నూరు తహసీల్దార్‌కి, ఏపిఎం కు వినతి పత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా యానిమేటర్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతు యానిమేటర్లకు మూడు సంవత్సరాల కాల పరిమితి, 45 సంవత్సరాల వయోపరిమితి రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యానిమేటర్‌లకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ.26 వేల వేతనం ఇవ్వాలని కోరారు. రాజకీయ వేధింపులు ఆపాలని, లోకోస్ యాప్ కు కావలసిన నెట్‌వర్క్‌ను ప్రభుత్వమే అందించాలని, సెల్ ఫోన్లు ఉచితంగా ఇవ్వాలని కోరారు. అనంతరం సిఐటియూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా డి అరుణకుమారి, పార్వతి, కోశాధికారిగా సామ్రాజ్యం కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

కళ్లంలో ఇంజినీరింగ్ కాలేజీలో 'సంకల్ప్' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

కళ్లం హరనాధరెడ్డి ఇంజినీరింగ్ కాలేజిలో సెప్టెంబర్ 15 , 16 తేదీల్లో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు 'సంకల్ప్-2024' గోడపత్రికను సోమవారం కళాశాల డైరెక్టర్ డాక్టర్ యం.ఉమాశంకర్‌రెడ్డి ఆవిష్కరించారు. రాష్ట్రం నలుమూలల నుండి వివిధ ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి తెలిపారు. ఈ సదస్సులో సాంకేతిక, మేనేజ్‌మెంట్, క్రీడలకు సంబంధించి వివిధ విభాగాలైన ప్రాజెక్ట్ ఎక్స్‌పో, క్విజ్, హాకతాన్, కోడ్ సిఫర్, పేపర్ ప్రజంటేషన్, ట్రెజరర్ హంట్ క్రీడల్లో క్రికెట్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, త్రోబాల్, టెన్నిస్, క్యారమ్స్, చెస్ పోటీలు ఉంటాయని, రూ.4 లక్షలకుపైగా ప్రోత్సాహక



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కాలేజి డైరెక్టర్, ప్రిన్సిపాల్ తదితరులు

బహుమతులు అందజేస్తామన్నారు. సంకల్ప్ కన్వీనర్‌గా డాక్టర్ జెవికె రత్నం, కోకన్వీనర్లుగా డాక్టర్ డి.వెంకట్రావు, డాక్టర్ పి.రత్నబాబు, డాక్టర్ సిహెచ్.శ్యామళాదేవి వ్యవహరిస్తారన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న సచివాలయ సిబ్బంది

బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలంలో మునమాక, వడ్లమూడివారి పాలెం, రొంపిచర్ల, గోగులపాడు, కర్లకుంట, నల్లగార్లపాడు, మాచవరం గ్రామ సచివాలయాలలో సోమవారం బాల్య వివాహాలపై అవగాహన సదస్సులు జరిగాయి. ఈ సంద స్సులలో బాల్యవిహహాలు వలన కలిగే అనర్ధాల గురించి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వివాహం చేసుకునే మగవారికి 21 ఏళ్ళ వయస్సు, ఆడవారికి 18 ఏళ్ల వయస్సు కలిగి ఉండాలన్నారు.వీటిని అతిక్రమించి బాల్యవివాహాల చేస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్ వైజర్లు కె.శశిదేవి, దేవిబాయి పాల్గొన్నారు.



జాబ్ మేళా పోస్టల్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అమరావతి

సెప్టెంబర్ రెండు మూడు తారీకుల్లో బీసీవై పార్టీ ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్కే యాదవ్ సోమవారం అమరావతిలో జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆర్కే మాట్లాడుతూ నిరు ద్యోగులకు భృతి కల్పించేందుకు బీసీవై పార్టీ తరపున వివిధ ప్రవేటు కంపెనీల్లో పదో తరగతి,డిగ్రీ,పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దృక్ప థంతో పార్టీ పనిచేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో నిరుద్యోగ ఐక్యవేదిక అధ్యక్షులు సుబ్రమణ్యం శివరామకష్ణ బొడ్డు శ్రీను బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న సంస్థ నిర్వహణ సభ్యులు

ఘనంగా జాతీయ వృద్ధుల దినోత్సవం

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

భారత్ జాతీయ వద్ధుల దినోత్సవాన్ని హెల్ప్ పౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఆదరణ వృద్ధుల ఆశ్రమంలో సోమవారం నిర్వహించినట్లు సంస్థ ఫౌండర్ కంచర్ల బుల్లి బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు బ్రెడ్డు, పండ్లను పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన బెల్లంకొండ మండలం ప్రభుత్వ ఆయుర్వేదం వైద్యులు శ్రీనివాసరావు మాట్లాడుతూ వృద్ధులు ఈ జాతి సంపద అని, వారి అనుభవాలు భావి తరాలకు ఒక దిక్సూచిలా పనిచేస్తాయని చెప్పారు. వృద్ధుల పట్ల నిర్లక్ష్యాన్ని వీడి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో వివిధ మండలాల ప్రభుత్వ ఆయుర్వేదం వైద్యులు పి.సరళ, కాంచన, సంస్థ సభ్యులు సురేష్ సోమశేఖర్, రిషిత, జిలానీ పాల్గొన్నారు.

చెంచుకాలనీలో మౌలిక వసతులు కల్పించండి

- ధరణికోటలోని కాలనీలో సమస్యలు
- సుమారు 120 కుటుంబాల నివాసం
- ఉచితంగా ఇళ్లు కట్టించండి
- ప్రభుత్వానికి కాలనీవాసుల విజ్ఞప్తి



కాలనీ వాసి దుర్గారావు

ప్రజాశక్తి - అమరావతి

మండల పరిధిలోని ధరణికోటలో ఉన్న చెంచుకాలనీ పరిస్థితి దయ నీయంగా ఉందని ఆ కాలనీవాసులు చెబు తున్నారు. సత్తెన పల్లి రోడ్డులో ఉన్న ఈ కాలనీలో సుమారు 120 కుటుంబాలు నివసిస్తున్నాయని, ఇక్కడ ఎలాంటి అభివృద్ధి లేదని అన్నారు. గతంలో చెరువు పోరంబోకులో గుడిసెలు వేసుకున్న చెంచులకు నివాస స్థలాలు అందించిన ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించలేకపోయిందని ఆ కాలనీకి చెందిన పెద్దమనిషి దుర్గారావు సోమవారం తెలిపారు. చెంచుకాలనీ వైపు ప్రభుత్వ అధికారులు గానీ, నాయకులు గానీ కన్నెత్తి చూడటం లేదని, అభివృద్ధికి ఆమడ దూరంలో తమ కాలనీ ఉందని అన్నారు. తాగునీటి వసతి కల్పిస్తామంటూ ఉన్న కాస్త రోడ్డు మధ్యలో పగలగొట్టి నెలలు గడుస్తున్నా దీనిని పూడ్చ లేదని చెప్పారు. దీంతో పాద చారులు, చిన్నారులు, వాహనదారులకు అసౌకర్యానికి గురవుతున్నారని, కాలనీ మొత్తం దుర్గంధంలో ఉందని మురుగునీరు ముందుకు పోయేందుకు సైడు కాలువలు లేవని కాలనీ వాసులు తెలిపారు.

వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున కనీసం సైడ్ కాల్వల్లో పూడిక తీసి మురుగుపారేలా చూడాలని చెంచు కాలనీవాసులు కోరుతున్నారు. తమ కాలనీలో మౌలిక సద ుపాయాలు కల్పిం చాలని, సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని, మురుగు తొలగింపునకు చర్యలు చేపట్టాలని, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం ఉచితంగా ఇళ్లు కట్టించి ఇవ్వాలని కోరారు.



చెంచుకాలనీలో మురుగు కాల్వ ..



రోడ్డుకు అడ్డంగా ఉన్న తాగునీటి ట్యూబ్‌లు

నిర్దిష్ట కాల పరిమితిలోగా ప్రగతి పథకాల పనులు

అంతర్గత అధికారుల సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఎల్.శివశంకర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

మంచి గుర్తింపు వచ్చేలా ప్రగతి పథకాల పనులను నిర్దిష్ట కాల పరిమితి లోపు పూర్తి చేయడం, నిరంతర పను లను సత్వరం కొనసాగించాలని జిల్లా లోతేటి కలెక్టర్ శివ శంకర్ అన్నారు. కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో సోమవారం సాయంత్రం జిల్లా అధి కారులతో సమీక్ష, మండల అధికారులతో జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పని తీరుపై చర్చించారు. ప్రధానంగా జిల్లాలో ఎంతమంది గర్భిణులు వైఎస్సార్ సంపూర్ణ పోషణను తీసుకుంటున్నారని కలెక్టర్ ప్రశ్నించారు. వాటిని ఆన్ లైన్ లో అప్ డేట్ చేయాలన్నారు. బరువు తక్కువ, ఎత్తు తక్కువ ఉన్న పిల్లలకు గుర్తించారా? అని ప్రశ్నించి వారికి వై.ఎస్.ఆర్ సంపూర్ణ పోషణ అందు తుందా? లేదా అని అడిగి తెలుసుకున్నారు.టి.హెచ్.ఆర్ (టేక్ హోమ్ రేషన్) ప్రతీ ఇంటికీ రేషన్ పంపిణీ కార్యక్రమం ఎలా జరుగుతుందని అడిగారు.ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ అమలులో వెనుక బడ్డ మండలాలను ప్రోగ్రెస్ లోని తీసుకు రావాలని, ప్రతి ఇంటికి తిరిగి ఫీవర్ సర్వేను పూర్తి చేయా లని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలని, పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గహ నిర్మాణ పథకాలలో జగనన్న కాలనీలో ఇల్లు నిర్మించుకుంటూ లబ్ధిదారుల ఇళ్లకు మంచినీటి సౌకర్యం విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు సంబంధించిన సర్వేను పూర్తి చేసి, యాప్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. మ్యాజిక్స్ సోప్ పిట్స్ కి పం చాయతీల ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రక్తహీనత (ఎనీమియా)తో బాధపడుతున్న బాలికలకు ఐరన్ ఫోలిక్ మాత్రలను జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లలో పంపిణీ చేసి బాలికలు వేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు.80 శాతం కన్నా తక్కువ పౌష్టికాహారం చేస్తున్న స్కూల్స్ ను ప్రత్యేకంగా క్షేత్ర స్థాయి లో పరిశీలన చేసి నివేదికను అందజేయాలని సూచించారు.నాడు - నేడు పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా చూడాలన్నారు. నాడు - నేడు ఫేజ్ 2 పనుల ఫోటోలు ప్రతీ వారం తప్పని సరిగా అప్ లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.రీ సర్వే పనులు ప్రక్రియలో భూముల హద్దు రాళ్లు వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. ప్రతి బుధవారం మండల పరిషత్ అధికారులు, తహశీల్దార్లు 'జగనన్న కు చెబుదాం' కార్యక్రమంపై సమీక్ష నిర్వహించి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.



ఆరోగ్య మిత్ర అప్పారావు కు ప్రసంసాపత్రం అందజేస్తున్న కలెక్టర్



సమీక్ష సమావేశంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అధికారులు

ఉత్తమ ఆరోగ్య మిత్రకు అవార్డు

డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం లో పనిచేస్తున్న ఆరోగ్య మిత్రాలను ప్రోత్సహించటం కోసం రాష్ట్ర ప్రభుత్వం అవార్డులను అందిస్తోందని కలెక్టర్ అన్నారు. అందులో భాగంగా జూలై-2023 నెలకు గాను సేవ మిత్రా అవా ర్డుకు వినుకొండ పట్టణంలోని తిరుమల నర్సింగ్ హోం హాస్పిటల్‌లో పనిచేస్తున్న ఆరోగ్య మిత్ర కాకాని అప్పారావు ఎంపిక అయ్యారు. ఈ అవార్డును కలెక్టర్ చేతుల మీదుగా స్థానిక కలెక్టరేట్ లో సోమవారం ఆయన అవార్డుతో పాటు రూ.5 వేలు నగదును అందుకున్నారు. కార్యక్రమం లో జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ పి. సునీల పాల్గొన్నారు.

వైసిపి అవినీతి, అక్రమాలు ఎండగట్టండి

డాక్టర్ చదలవాడ అరవిందబాబు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

మహాశక్తి ప్రచార రథం ద్వారా వైసిపి అవినీతి అక్రమాలు ఎండగట్టాలని టిడిపి నరసరావుపేట నియోజకవర్గ బాద్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. రొంపిచర్ల మండలం పరగటిచర్ల గ్రామంలో సోమవారం మహాశక్తి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి టిడిపి మేనిఫెస్టోనీ గ్రామ ప్రజలకు వివరించారు. అరవిందబాబు మాట్లాడుతూ తెలుగు మహిళల మహాశక్తి కార్యక్రమం వైసీపీ అవినీతి అక్రమాలను అంతమొందించే ఆదిపరాశక్తి అవుతుందన్నారు. రాష్ట్రంలో మహిళల పైన అనుచిత వ్యాఖ్యలు చేసి అత్యాచారాలు చేసిన వైసిపి నాయ కుల అధికార మదాన్ని అణచివేయడానికి ప్రతి మహిళా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో నరసరావుపేట తెలుగు మహిళలు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మహిళలను అభినందిస్తున్న చదలవాడ అరవిందబాబు

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెదకూరపాడు గ్రామానికి చెందిన బొక్క దానమ్మ కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని సోమవారం టిడిపి నాయకులు అందించారు. దానమ్మ అనారోగ్యంతో మరణించారు. పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ పార్టీ నాయకులు ద్వారా సహాయం అందజేశారు. టిడిపి నాయకులు రమేశ్, సుధాకర్, రమేష్, పెద్దోడు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఐ పొదిల ప్రసాద్ కు మాతృవియోగం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్



ప్రవాసాంధ్రుడు, గుంటూరు ప్రభుత్వ వైద్యశాల మిలీనియమ్ బ్లాక్ నిర్మాత డాక్టర్ పొదిల ప్రసాద్ మాతృ మూర్తి పొదిల హైమా వతి(80) సోమ వారం గుంటూరులో మృతి చెందారు. డాక్టర్ ప్రసాద్ స్వగ్రామం సత్తెనపల్లి మండలం ఫణిదంలో మంగళ వారం అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. ఏడాది క్రితం ప్రసాద్ తండ్రి రత్తయ్య మృతి చెందారు. హైమావతి మృతికి పలువురు వైద్యులు, ప్రవా సాంధ్రులు, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు.

పేదల ఇళ్ల పట్టాల కోసం ధర్నా

- కాజ సచివాలయం వద్ద సిపిఎం ధర్నా
- చెరువు పోరంబోకు భూముల్లో నివసిస్నున్న పేదలు
- రెవిన్యూ పరంగా కన్వర్షన్ చేసి పట్టాలు ఇవ్వండి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి మండలం కాజ గ్రామంలో పుల్లయ్య నగర్ , సుందరయ్య నగర్,వెంకటరెడ్డి పాలెం చెరువు లో నివాసం ఉంటున్న పేద ప్రజలందరికీ ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ కాజా సచివాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూ కాజలో గత నలభై ఏళ్లుగా ప్రభుత్వ భూములలోను, చెరువు పోరంబోకు భూములలోను ఇళ్లు వేసుకుని నివాసం ఉంటున్న పేదలందరికీ ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ఫారెస్ట్ భూములను, ప్రభుత్వ భూములను కన్వర్షన్ చేసి భూములిస్తుందని, గత అనేక సంవత్సరాలుగా ఇళ్ల నిర్మాణం చేసుకొని నివసిస్నున్న పేదలకు పట్టాలు ఎందుకు ఇవ్వదని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మో హన్ రెడ్డి రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఇంటి కల సాకారం చేస్తా మని వాగ్దానం చేశారని, ప్రభుత్వంపై పైసా ఖర్చు లేకుండా ఇళ్ల పట్టాల మంజూరు చేయవచ్చని అన్నారు. చెరువు పోరంబోకులను రెవిన్యూ పరంగా కన్వర్షన్ చేసి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని లేనిపక్షంలో రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని చెప్పారు. అనంతరం సిపిఎం మంగళగిరి నాయకులు బి .కోటేశ్వరి, టీ. ప్రసాద్ రెడ్డి ప్రసంగించారు. అనంతరం సచివాలయం అధికారికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆళ్ల సాంబి రెడ్డి, సింహాద్రి సుమ, బి. సత్యమారెడ్డి, గాదె రామారావు, పాలేటి అప్పారావు, శివయ్య ,బ్రహ్మారెడ్డి, మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న ఈమని అప్పారావు తదితరులు

ఎమ్మెల్యేకు బాపయ్యనగర్‌వాసుల వినతి

ప్రజాశక్తి-తాడేపల్లి

ఉండవల్లి బాపనయ్యనగర్ వాసులు ఇళ్లపట్టాలు మంజూరు చేయాలని సోమవారం స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. గత 50 ఏళ్ల నుంచి బాపనయ్యనగర్‌లో ఎస్‌సి, ఎస్‌టి, బిసి తరగతులకు చెందిన సుమారు 300 కుటుంబాలు నివశిస్తున్నామని పేర్కొన్నారు. గత పంచాయతీ పాలకవర్గం ఈ ప్రాంతంలో సిమెంటు రోడ్లు, విద్యుత్, డ్రెయినేజీ, మంచినీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. ఇక్కడ నివాసముంటున్న ప్రజలకు స్థానికంగానే పట్టాలివ్వాలని గత 15 సంవత్సరాల నుంచి సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేసి సమస్యను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. అయినా సమస్య నేటికీ పరిష్కారం కాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల గడపగడపకు వైసిపిలో భాగంగా పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి సిపిఎం నాయకులు వినతిపత్రం ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు. అయినా ఇంతవరకు సమస్య పరిష్కారానికి నోచుకోలేదని చెప్పారు. అలాగే ఇటీవల ఉండవల్లి అమరారెడ్డినగర్‌లో నిర్మించిన రోడ్డు డ్రెయిన్ టు డ్రెయిన్ నిర్మించకపోవడం వల్ల ఎదురెదురుగా వాహనాలు వస్తే తప్పుకోవడానికి ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. తక్షణమే రోడ్డును డ్రెయిన్ టు డ్రెయిన్ రోడ్డుగా మార్పు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ దీనిపై తగు చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వరరావు, ఈమని రామారావు, సైకం వెంకటనారాయణ, బాపనయ్యనగర్ వాసులు ఉన్నారు.



అన్నీ ఉన్నా... అందని పింఛన్

సిపిఎం నాయకుల ఎదుట మెల్లంపూడి ఎస్టీ కాలనీ మహిళ ఆవేదన

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎం టి ఎం సి పరిధిలోని మెల్లంపూడి ఎస్టీ కాలనీకి చెం దిన లక్ష్మీబాయి అనే వికలాంగు రాలకు ప్రభుత్వం ఇచ్చే పిం ఛన్ అందని ద్రాక్షలా మారింది. అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉన్నా కూడా అది కారులు తనని నిర్ల క్ష్యం చేశారంటూ సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి ఎదుట ఆమె ఆవేదన చెందింది. ఆదివారం ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు గ్రామంలోని ఎస్టీ కాలనీకి వెళ్లిన వెంకటరెడ్డికి, లక్ష్మీబాయి తనకు పింఛన్ రావడంలేదని, రెండు చేతులు పని చేసుకునేందుకు సహకరించమని చెప్పింది. తమకు పింఛన్ ఇప్పించాలని కోరింది. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉన్నా కూడా నిరాశ్రయు రాలైన మహిళకు పింఛను ఇవ్వకపోవడం అన్యాయమని ఆయన అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి, లక్ష్మీ బాయికి పింఛను ఇవ్వాలని కోరారు.


సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి వెంకటరెడ్డితో లక్ష్మీబాయ్

వడ్డమానులో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి - తుళ్లూరు

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సుపరిపాలన దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని తాడికొండ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్, పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వడ్డమాను గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం నిర్వ హించారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లా డుతూ, జగన్ మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమం,అభివృద్ధికి పెద్దపీట వేశారని చెప్పారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కె.శేషగిరిరావు,ఎస్. సందీప్, ఎం.కోటిరెడ్డి, ఎ.జోజి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేకతను సంతరించుకున్న సచివాలయ వ్యవస్థ

ప్రజాశక్తి - తాడికొండ

సచివాలయ వ్యవస్థ దేశంలోనే ఒక ప్రత్యేకతను సంతరించుకుందని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెని క్రిస్టినా అన్నారు. తాడికొండ మండలం రావెల గ్రామంలో సచివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు పాలన వచ్చిందని, మహాత్మా గాంధీజీ కలలుగన్న సచివాలయ వ్యవస్థను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సాకారం చేశారని కొనియాడారు. సచివాలయం ద్వారా ప్రజలకు వివిధ రకాల సేవలు ఇంటి ముంగిటకు వస్తున్నాయన్నారు. తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి లు మాట్లాడుతూ పార్టీ కోసం మనందరం సైనికుల పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. తొలుత గ్రామ సచివాలయాన్ని కత్తెర సురేష్ కుమార్, పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి నాయకులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


రావెలలో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న హెని క్రిస్టినా

అంతర్జాతీయ న్యూరో సైన్స్ కార్యశాల ప్రారంభం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కెఎల్ యు డీమ్డ్ యూనివర్శిటీలో ఐదురోజుల అంతర్జాతీయ కార్యశాలను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాస్, మైసూర్ జెఎస్ఎస్ మెడికల్ కళాశాల ఆచార్యులు డాక్టర్ టిఎస్ఎస్ రావు, బెంగళూరులోని నిమ్ హాన్స్ మానవ మెదడు బ్యాంక్ డాక్టర్ అనితా మహదేవన్, హనుమ శ్రీనివాసరెడ్డి భవనం లు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు. మానవ మెదడులాగా పనిచేసే విధంగా మథర్ బోర్డు రూపకల్పనకు ఇప్పటికే రోడ్ మ్యాప్ సిద్ధమయిందని శ్రీనివాస్ అన్నారు. కెఎల్ వర్శిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ కెఎస్.జగన్నాథరావు మాట్లాడుతూ కృత్రిమ మేధస్సుతో మానవ మెదడులో తలెత్తే సమస్యలకు పరిష్కారాన్ని కనుగొనడానికి ప్రపంచస్థాయిలో జరుగుతున్న పరిశోధనలు సత్ఫలితాలను అందిస్తున్నాయన్నారు. ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ కు, బెంగళూరులోని నిమ్ హాన్స్ మానవ మెదడు బ్యాంక్ డాక్టర్ అనితా మహదేవన్, , మైసూర్ జెఎస్ఎస్ మెడికల్ కళాశాల ఆచార్యులు డాక్టర్ టిఎస్ఎస్ రావు, డాక్టర్ మురళీధర్ హెగ్డే, జపాన్ కు చెందిన శామ్యూల్ జెకె అబ్రహాం,డాక్టర్ శ్రీనివాస్ చక్రవర్తి.వి, హనుమ శ్రీనివాసరెడ్డి భవనం లకు, సర్ సివి రామన్ అవార్డులను అందజేసి వారిని ఘనంగా సత్కరించారు.


జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ అనితా మహదేవన్, కెల్ యు ప్రో ఛాన్సలర్ డాక్టర్ కెఎస్.జగన్నాథరావు

22 నుండి వార్డు సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలు

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు పురపాలక పరిధి లోని 17వార్డు సచివాల యాల పరిధి లోఈ నెల 22 నుండి 25 వరకు ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు పొన్నూరు మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహమ్మద్ సోమవారం విలేకరులకు తెలిపారు. ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు ఇంటి అడ్రస్ లు అప్లోడ్ తదితర 13 సేవలు ప్రభుత్వం నిర్ణయించినరుసుంకే అందించనున్నట్లు చెప్పారు. పేర్కొన్నారు పట్టణ పరిధిలోని ఆధార్ కేంద్రాలనువినియోగించుకోవాలని కోరారు.


పొన్నూరు మున్సిపల్ కమిషనర్ అహమ్మద్



ఎన్ఎస్ఎస్ఎం హైస్కూల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక అయితానగర్ ఎన్ఎస్ఎస్ఎం హైస్కూల్లో నూతనంగా ఏర్పాటు చేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్ ను వార్డ్ కౌన్సిలర్ గెడ్డటి సురేంద్ర సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను నియోటెరిక్ ఇన్నోవేటర్లుగా తీర్చిదిద్దేందుకు టింకరింగ్ ల్యాబ్ ఉపయోగపడుతుందని చెప్పారు. వివిధ రకాల త్రీడి డిజైన్లతో సెన్సార్లు, ప్రింటర్లు, ఎలక్ట్రానిక్ డెవలప్మెంట్ కి సంబంధించిన టూల్స్ అన్నింటిపై విద్యార్థులు శిక్షణ పొందవచ్చని చెప్పారు. కార్యక్రమంలో పిఎంసి చైర్మన్ రాజు, ప్రధానోపాధ్యాయులు రాజకిషోర్, ఉపాధ్యాయులు శర్మ, ఆదిలక్ష్మి, బెల్లంకొండ వెంకట్, ప్రసాద్, రాయన్న, అస్మతున్నీసా, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు బోనస్ పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మండలంలోని కాజలో పాడి రైతులకు సంఘం డైరీ ఆధ్వర్యంలో పాల దీనస్ పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఎం సి మేనేజర్ టి ఆనందరావు మాట్లాడుతూ వాడి రైతులకు సంఘం డైరీ బోనస్ లను అందించి ప్రోత్సహిస్తున్నదని పేర్కొన్నారు. కాజా సొసైటీ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరెడ్డి మాట్లా డుతూ ఖాజా గ్రామంలో 197 మంది రైతులకు రూ.378, 878 బోనస్ ను పంపిణీ చేసినట్లు చెప్పారు. అదేవిధంగా పాల ఉత్పత్తిదారులకు పాల క్యాన్లను ప్రోత్సా హంగా అందించామన్నారు. ఈ కార్యక్రమంలో అత్యధికంగా పాలు పోసిన మొదటి ముగ్గురు పాల ఉత్పత్తిదారులకు చావా తారక రామారావు కు రూ.20,884లు, కొల్లూరు బుల్లియ్య కు రూ. 10374, మాణిక్యాల వెంకటేశ్వరరావుకు రూ.9037 లు వీరితోపాటు మరికొంతమంది రైతులకు బోనస్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గతంలో 10 శాతం బోనస్ ఇచ్చే వారిని, ప్రస్తుతం నాలుగు శాతం ఇవ్వటం ఏమిటని సంస్థ ప్రతి నిధులను అడిగారు. దీనిపై ప్రతినిధులు మాట్లాడుతూ గతంలో లీటర్ ధర తక్కువగా వచ్చేదని ప్రస్తుతం లీటర్ ధర 80 రూపాయలకు పెంచడం జరిగిందని అదేవిధంగా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరుగు తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరీ సిబ్బంది ఉంగుటూరు కోఆర్డినేటర్ అమ్మిశెట్టి వెంకటేశ్వరరావు ఫీల్డ్ సూపర్వైజర్ చేబ్రోలు శివకష్ణ సంఘ వేతన కార్యదర్శి ఉడతా శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.



ఆయుర్వేదిక్ హాస్పిటల్‌ను సందర్శించిన వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి-గుంటూరు



భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు సోమవారం వెంకటేశ్వరా ఆయుర్వేదిక్ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌ను సందర్శించారు. దుష్ఫలితాలు లేని ఆయుర్వేద వైద్యం, కేరళ పంచకర్మ ద్వాఆర సేవలు అందించటం అభినందనీయమన్నారు. దీర్ఘకాల వ్యాధులైన కీళ్ల నొప్పులు, చర్మవ్యాధులు, నరాల వ్యాధులు, పక్షవాతం తదితర వాటికి ఆయుర్వేదం బాగా పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యానాయుడు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, హాస్పిటల్ చైర్మన్, ఎండి డాక్టర్ కొండా వెంకటేశ్వర్లును కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో భాష్యం రామకృష్ణ, చరణ్‌సాయి, కరుణాకర్, డాక్టర్ జె.ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



సర్టిఫికెట్లతో వాలీబాల్ ప్లేయర్లు

వాలీబాల్‌లో సత్తాచాటిన కెవిఎస్ విద్యార్థులు

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక కేంద్రీయ విద్యాలయం విధ్యార్థులు అండర్ 17 వాలీబాల్ పోటీల్లో సత్తా చాటారు. రీజియన్ స్థాయిలో సత్తాచాటటమే కాకుండా జాతీయ జట్టుకు ఇరువురు విద్యార్థులు ఎంపికయ్యారు. కేవిఎస్ ఫిజికల్ డైరెక్టర్ బి.రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల రీజియన్ స్థాయిలో హైదరాబాద్‌లో జరి గిన అండర్ 17 వాలీబాల్ పోటీల్లో పాల్గొన్న పాఠశాల బాలికల జట్టు మంచి ప్రతిభను చూపించి మూడో స్థానంలో నిలిచిందన్నారు. ఈ నేపథ్యంలో జట్టు కెప్టెన్ కె.క్లైన్సీ. టి. విన్నీ జాతీయ స్థాయి పోటీలకు ఎన్నికయ్యారని, వారు వచ్చే నెలలో ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. వాలీబాల్‌లో సత్తా చాటిన క్రీడాకారుల్లో బి.అనూష, జి.సాహితి, డి.పూజిత, టి.భార్గవి, జి.హిమశ్రీవిద్య, కె.హరిహంసిక ఉన్నారు. ఇదిలా ఉంటే రీజియన్ స్థాయిలో హైదరాబాద్‌లో జరిగిన అథ్లెటిక్స్ మీట్‌లో జావెలిన్ త్రోలో 12వ విధ్యార్థిని పి.హరిణి బంగారు పథకాన్ని సాధించింది. వచ్చేనెలలో జరిగే జాతీయ స్థాయి అథ్లెటిక్స్ మీట్‌కు హరిణి ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ తెలిపారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ డి.శ్రీకాంత్, కోచ్ డి.అజయ్‌తో పాటు ఉపాధ్యాయ బృందం క్రీడాకారులను అభినందించారు.



గోల్డ్ మెడల్ సాధించిన హరిణి



మాట్లాడుతున్న వేణుగోపాల్

కిట్స్‌లో వ్యక్తిత్వ వికాసంపై సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

కిట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇంజినీరింగ్ విద్యార్థులకు సోమవారం వ్యక్తిత్వ వికాసంపై వర్క్‌షాప్ నిర్వహించారు.నవ జాగృతి సొల్యూషన్స్ పైలెట్ ఫ్యాకల్టీ డాక్టర్ తిరువీధి వేణుగోపాల్ ముఖ్య అతిథిగా హాజరై సానుకూల దృక్పదం ఎలా పెంపొందించుకోవాలో వివరించారు. పేరెంటింగ్, లక్ష్య సాధన, సెల్ఫ్ డిఫెన్స్ గురించి తెలియజేశారు.ప్రతి విద్యార్థి ఈ స్కిల్స్ ఉన్నత శిఖరాలు చేరుకోవటానికి ఉపయోగకరంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు, సెక్రెటరీ శేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, అకడమిక్ డైరెక్టర్ హరిబాబు ప్రసంగించారు. అనంతరం వేణగోపాల్‌ను కళాశాల యాజమాన్యం మెమెంటోతో సత్కరించింది. కార్యక్రమాన్ని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎం.శ్రీనివాస శేషసాయి పర్యవేక్షించారు.

ముగిసిన మోటివేషన్ తరగతులు

కిట్స్‌లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆధ్వర్యంలో డిస్కవరింగ్ స్ట్రెగ్త్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్‌పై మోటివేషన్ తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సోషల్ ఇంపాక్ట్ సొల్యూషన్స్ కో ఫౌండర్ శివశంకర్ కంతేటి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో కాలేజి చైర్మన్ కోయి సుబ్బారావు, సెక్రెటరీ కోయి శేఖర్, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

కలెక్టర్ స్పందనకు 178 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

రీఓపెన్ అయిన పిటీషన్లను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి , జిల్లా సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. వెంకట శివరామిరెడ్డి , డిప్యూటీ కలెక్టర్ లలితా, డిఆర్‌ఓ కె.చంద్రశేఖర్‌రావు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 178 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి అందిన స్పందన అర్జీలను నిర్ణీత గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన ఫిర్యాదులు తిరిగి రీ ఓపెన్ కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రీఓపెన్ అయిన 61 పిటీషన్లను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ జె. మోహనరావు, డిఆర్‌డిఏ పీడీ హరిహరనాథ్, సాంఘీక సంక్షేమ శాఖ డీడీ మధుసూధనరావు, పంచాయతీ రాజ్ ఎస్.ఇ గుర్రం బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, జెసి తదితరులు

పొన్నెకల్లులో బెల్టుషాపును తొలగించాలి

తాడికొండ మండలం, పొన్నెకల్లులో గత మూడు నెలల క్రితం ప్రభుత్వ మద్యం షాపును తొలగించారని, అయితే మద్యం మాఫియా గ్రామంలోనే బెల్టుషాపును ఓపెన్ చేసి విక్రయాలు చేపట్టారని, తక్షణమే బెల్టుషాపును తొలగించాలని కోరుతూ మండల వైసిపి అధ్యక్షుడు పి.సీతారామిరెడ్డి, తదితరులు స్పందనలో అర్జీ అందచేశారు. ప్రభుత్వ మద్యం షాపును తొలగించిన నాటి నుండి లిక్కరు రూ.120లు ఉండగా క్వార్టరు రూ.250లకు విక్రయిస్తున్నారని తెలిపారు. గతంలో చాలాసార్లు ఈ విషయం స్పందనలో, మంగళగిరి ఎక్సైజ్ వారికి తెలియచేసినా ఎవ్వరూ పట్టిగంచుకోవట్లేదన్నారు. ప్రజలు మద్యం తాగి వాహనాలు నడిపి, రోడ్డుప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. కావున బెల్టుషాపును తొలగించాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో పి.సుబ్బయ్య, తదితరులున్నారు.



జిఎంసి స్పందనకు 25 ఫిర్యాదులు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజల నుండి స్పందనకు అందే ఫిర్యాదులు నిర్దేశిత గడువులోగా పరిష్కారం అయ్యేలా విభాగాధిపతులే స్వయంగా పరిశీలించి పరిష్కరించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ పెద్ది రోజా సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో స్పందన నిర్వహించారు. విభాగా వారీగా అర్జీల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. మొత్తం 25 ఫిర్యాదులు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 7, ఇంజినీరింగ్ విభాగం 11, రెవెన్యూ విభాగం 5, ప్రజారోగ్య విభాగానికి సంబందించి 2 ఫిర్యాదులు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, డి.రవీంద్ర, ఎస్.ఈ. భాస్కర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, బయాలజిస్ట్ మధుసూదన్, ఉపా సెల్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న అడిషనల్ కమిషనర్

సబ్ కలెక్టర్ స్పందనకు ఐదు అర్జీలు

ప్రజాశక్తి-తెనాలి: ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో అధికారుల దృష్టికి తెచ్చారు. సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ అర్జీలు స్వీకరించారు. మొత్తం ఐదు అర్జీలు దాఖలైనట్లు సబ్ కలెక్టర్ తెలిపారు. వాటిలో రెవిన్యూ శాఖకు సంబంధించి రెండు, మునిసిపాలిటీ, పోలీస్, ఇరిగేషన్ శాఖలకు సంబంధించి ఒక్కో అర్జీదాఖలయ్యాయి.

మాస్టిన్‌లకు ఎస్సీ కులధ్రు వీకరణ ఇప్పించాలి

దుగ్గిరాల మండలం తుమ్మపూడికి చెందిన మహిళలు మాస్టిన్‌లకు ఎస్సీ కులధృవీకరణ ఇప్పించాలని సబ్ కలెక్టర్‌ను కోరారు. వినతిపత్రాన్ని సమర్పించారు. ఏపి కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు మన్నవ నాగ మల్లేశ్వరరావు మాట్లాడుతూ తుమ్మపూడిలో 200 మంది ఎస్సీలకు, అలాగే జిల్లాలో 20 వేల మంది ఎస్సీలకు 2020లో మాస్టిన్ కులస్తులకు ఎస్సీ కుల ధృవీకరణ ఇచ్చారన్నారు. అయితే 2022లో ప్రభుత్వ జీవో ఇవ్వటం వల్ల చేయూత పథకానికి మాస్టిన్‌లు అనర్హులుగా మారుతున్నారన్నారు. ఈనెలాఖరుతో చేయూత పథకానికి గడువు ముగుస్తున్న నేపథ్యంలో మాస్టిన్‌లకు తక్షణమే ఎస్సీ కుల ధృవీకరణ ఇవ్వాలని ఆయన కోరారు. కచ్చితంగా సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ హామీ ఇచ్చినట్లు రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి చెప్పారు. కార్యక్రమంలో జెట్ట బాలరాజు, మన్నవ వెంకాయమ్మ, బి.రాజేశ్వరి, లలితాంబ, అలివేలు, ముత్యాలు, మార్తమ్మ, ధనలక్ష్మి పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్

స్పందన కరువు

ప్రజాశక్తి - మంగళగిరి: మంగళగిరి తాడేపల్లి నగరపాలక పరిధిలోని కార్పొరేషన్ కార్యాలయంలో ప్రతి సోమవారం అధికారులు స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివిధ సమస్యలపై ఈ కార్యక్రమంలో వినతులు సమర్పించవచ్చునని ముందస్తుగా అధికారులు పిలుపు నిస్తున్నప్పటికీ ప్రజల్లో స్పందన కరువు అవుతుంది. ఇక్కడి నుంచి నేరుగా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి అక్కడ వినతులు సమర్పిస్తున్నారని అధికారులు చెబుతున్నారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఒక్క అర్జీ కూడా రాలేదని అధికారులు తెలిపారు.

క్లౌడ్ కంప్యూటింగ్‌తో ఐటీ సేవలు సులభతరం

ప్రజాశక్తి-గుంటూరు

క్లౌడ్ కంప్యూటింగ్ ద్వారా ఐటీ సేవలను సులభతరం చేయవచ్చని బెంగళూరులోని స్మార్ట్‌బ్రిడ్జ్ అకడమిక్ ఇనిషియేటివ్ డైరక్టర్ యుక్తేష్ చింతమడాక అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ అండ్ ఇన్ఫర్మాటిక్స్ విభాగం, ఐబీఎమ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ' క్లౌడ్ యాప్ డెవలప్‌మెంట్ విత్ రెడ్‌హాట్ ఓపెన్‌షిఫ్ట్' అనే అంశంపై ఐదు రోజుల పాటు నిర్వహించనున్న ఇన్-పర్సన్ ఫ్యాకల్టీ బిల్డ్‌థాన్ ప్రోగ్రామ్‌ను సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో యుక్తేష్ మాట్లాడుతూ క్లౌడ్ కంప్యూటింగ్ అంటే ఇంటర్నెట్‌గానీ, ఇతర రిమోట్ సర్వర్ల ద్వారా సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ సేవలను పొందడమన్నారు. ఈ క్లౌడ్ కంప్యూటింగ్ ద్వారా ప్రపంచంలోని ఏమూలన ఉన్న డేటానైనా, సమాచారాన్నైనా, అప్లికేషన్ అయినా పొందవచ్చున్నారు. ఈ విధానం ద్వారా సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ సేవలు పొందేందుకు అవసరమైన వ్యయం గణనీయంగా తగ్గుతుందన్నారు. క్లౌడ్ కంప్యూటింగ్‌లో నిష్ణాతులైన విద్యార్థులు క్లౌడ్ ఆర్కిటెక్ట్, క్లౌడ్ సెక్యూరిటీ స్పెషలిస్ట్, క్లౌడ్ డెవలపర్ లేదా క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజర్‌గా కెరీర్ ప్రారంభించవచ్చునని తెలియజేసారు. కార్యక్రమంలో బెంగళూరులోని ఐబిఎం సిఎస్ఆర్ అకడమియామని మధుకర్, వర్సిటీ ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు ప్రసంగించారు.



మాట్లాడుతున్న యుక్తేష్